నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
మెదక్
మంగళవారం | 17 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

ప్రపంచ నేత ఏచూరికి ఘన నివాళులు

లాల్ సలాం యోధుడ కామ్రేడ్ సీతారాం ఏచూరి అంటూ సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో సోమవారం సీపీఎం నాయకులు నివాళులర్పించారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ పపంచ కమ్యునిస్టు దేశాలతో సత్సంబంధాలు కలిగిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ ఏచూరి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం మల్లేశం, సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు, ప్రవీణ్, యాదగిరి, యాదవరెడ్డి, నాయకులు రాజయ్య, అశోక్, కృష్ణ, మహేష్, భూషణం, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



శాంసంగ్ కార్మికుల అరెస్టును ఖండిస్తున్నాం

నవతెలంగాణ-సంగారెడ్డి

తమిళనాడు రాష్ట్రంలోని శ్రీ పెరంబుదూర్ ప్లాంట్ లో తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న కార్మికులను యాజమాన్యం బెదిరిస్తూ అక్రమంగా అరెస్టు చేయడాన్ని సీఐటీయూ సంగారెడ్డి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్టు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. మల్లేష్, జి. సాయిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాంసంగ్ ఇండియా శ్రీపెరంబుదూర్ ప్లాంట్‌లోని 1723 మంది కార్మికులు.. వేతనాల పెంచాలని, పని గంటలు తగ్గించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని సమ్మెకు దిగారన్నారు. అయితే యాజమాన్యం పోలీసులతో బెదిరించి ఆ కార్మికులను అరెస్టు చేయడం సరికాదన్నారు. బహుళ జాతి విదేశీ కంపెనీలు మన దేశంలో ఉన్న చట్టాలను తుంగలో తొక్కేందుకు ప్రయత్నిస్తున్నాయని ఇక్కడ ప్రభుత్వాలు అనుమతించొద్దన్నారు. కార్మికుల శ్రమతో లాభాల్లో నడుస్తున్న యాజమాన్యం మాత్రం కార్మికుల వేతనాలు పెంచకుండా పనిభారం పెంచుతుందన్నారు. వేతనాలు పెంచాలని.. పనిభారం తగ్గించాలని కార్మికులు అడుగుతుంటే.. సమ్మె చేయనీయకుండా బలవంతంగా అరెస్టు చేసి నిర్బంధించడం సరికాదన్నారు. వెంటనే అక్కడి ప్రభుత్వం జోక్యం చేసుకొని కార్మికులను బేషరతుగా విడుదల చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. వారి పోరాటానికి సీఐటీయూ మద్దతిస్తూ.. వారికి సంఘీభావంగా నేడు నిరసనలు తెలియజేస్తామన్నారు.

మంగంపేట శివాలయ నిర్మాణానికి లక్ష విరాళం



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మంగంపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ నిర్మాణ పనుల్లో భాగంగా జంగం వీరప్ప కుటుంబ వారసులు ఒక లక్ష రూపాయల విరాళాన్ని ఆదివారం స్థానిక రామాలయ మాజీ కమిటీ చైర్మన్ వంజరి సత్యనారాయణ బృందానికి అందించారు. ఈ కార్యక్రమంలో మంగంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ మాచబోయిన మల్లేశం నాయకులు రూపే రావు నరేందర్, మన్నె రఘు, లక్ష్మణ్, వెంకటేష్, శేఖర్ రెడ్డి, కుమార్ స్థానిక యువకులు శివాలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండావిష్కరణ

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల తహసీల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేటి ఉదయం 9 గంటలకు జెండా ఆవిష్కరణ ఉంటుందని తాసిల్దార్ భూపాల్, ఎంపీడీవో రాజశేఖర్ తెలిపారు. అలాగే నేడు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల్లో జాతీయ పతాకావిష్కరణ ఉంటుందన్నారు.

గణనాథుడి మండపాల్లో వరప్రసాద్‌రెడ్డి పూజలు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని వెంకట్ రెడ్డినగర్, ఎస్సీ కాలనీల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి.. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రమణయ్య తిరుమలేష్, శ్రీనివాస్, ప్రవీణ్, చంద్ర, గోపి, వెంకట్,సాయి,నరేష్, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా గణనాథుని నిమజ్జనాలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మెటల్ కుంట, న్యాల్‌కల్, హద్నూర్, మామిడ్గి, రేజింతల్, రాఘవ పూర్‌లో ఆదివారం రాత్రి ఘనంగా నిమజ్జనాలు నిర్వహిం చారు. అంతకు ముందు వినాయకుడి లడ్డూ ప్రసాద వేలంపాటకు యువకులు, భక్తులు ఆసక్తి కరంగా పోటీపడ్డారు. మెటల్ కుంట శివాజీ సేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను వేలంపాటలో రూ.17,771కు మైపాల్ అనే భక్తు డు దక్కించుకున్నాడు. కాగా వాహనాలను ప్రత్యేకంగా అలంకరించి.. వీధుల గుం డా భక్తి పాటలతో, కోలాటాలతో ఊరేగింపు చేశారు. అనంతరం నారింజ ప్రాజెక్టులో నిమజ్జనాలు చేశారు.

విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మిరుదొడ్డి

విశ్రాంత పోలీసు అధికారులు సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షులుగా రిటైర్డ్ ఎస్ఐ గురప్పగారి రాజులు ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా రిటైర్డ్ డీఎస్పీ బైరి అంజయ్య, గౌరవ సలహాదా రులుగా రిటైర్డ్ ఎస్ఐ ఉప్పరి రత్నం, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ నసీర్ అద్దీన్, శ్రీరామ్ అంజనేయులు, కార్యదర్శిగా పి వీరారెడ్డి, సహాయ కార్యదర్శిగా మహమ్మద్ గౌస్ పాషా, మల్లయ్య రామారావు, కోశాధికారిగా కందుకూరి విశ్వనాథ, కార్యవర్గ సభ్యులుగా వెంకట్ రెడ్డి, ఏం చంద్రయ్య, పి మాధవరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, విశ్వనాథంలు ఎన్నికయ్యారు.


అప్పుల బాధతో వ్యక్తి బలవన్మరణం



నవతెలంగాణ-బెజ్జంకి

అప్పుల బాధతో వ్యక్తి బలవర్మానికి పాల్పడి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గుండారం గ్రామ శివారులో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన ఎనుగుల ముత్తయ్య వ్యవసాయం కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత ఎండ్ల క్రితం గల్ఫ్ దేశాలకు వెళ్లి అప్పుల పాలయ్యాడు. అప్పుల తీర్చడం కోసం మనస్థాపానికి గురై ఇంతకుముందు పురుగుల మందు సేవించి ఆత్మహత్యయత్నం చేశాడు. మళ్లీ అప్పుల బాధతో ఇంట్లో నుంచి వెళ్లిపోయి గుండారం గ్రామ శివారులో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య పాల్పడి మృతి చెందాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుని భార్య ఎల్లవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వాసత్రికి తరలించినట్టు ఎస్ఐ క్రిష్ణారెడ్డి తెలిపారు.

అద్దె కొంపల్లో... అంగన్వాడీ కేంద్రాలు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లాలో 1504 అంగన్వాడీ కేంద్రాలున్నాయి. వీటిల్లో 450 అంగన్వాడీ కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలున్నాయి. 432 కేంద్రాలు గ్రామ పంచాయతీ భవనాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయ భవనాలు, సామూహిక భవనాల్లో నిర్వహిస్తున్నారు. 622 అంగన్వాడీ సెంటర్లు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. మెదక్ జిల్లాలో 1076 అంగన్వాడీ కేంద్రాలున్నాయి. 500 సెంటర్లు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. మిగతా వాటిల్లో 300 వరకు గ్రామ పంచాయతీ, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, కమ్యూనిటీ హాల్స్‌లో నిర్వహిస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో 1150 అంగన్వాడీ కేంద్రాలున్నాయి. వీటిల్లోనూ 600 వరకు అద్దె భవనాల్లో నడుపుతున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో 7 నెలల పిల్లల నుంచి ఆరు సంవత్సరాల పిల్లల వరకు సంపూర్ణ భోజనం, బాలామృతం, గుడ్లు అందజేస్తున్నారు. బాలింతలు, గర్భిణలకు కూడా వీటిని అందిస్తున్నారు. పౌష్టికాహారం అందించడంతో పాలు ఆరోగ్యపరమైన సేవలు అందుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంలో ఐసీడీఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల్లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

> అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు విద్యతో పాటు గర్భిణులు, బాలంతలకు పౌష్టికాహారం అందించేందుకు నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల పట్ల నిర్లక్షం కొనసాగుతోంది. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణంలో తీవ్ర నిర్లక్షం కొనసాగుతోంది. ఉమ్మడి జిల్లాలో 1600 సెంటర్ల వరకు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఇరుకైన గదుల్లో పిల్లలు అవస్థలు పడుతున్నారు. వాటిల్లో కనీస సదుపాయాలుండవు. సొంత భవనాలు నిర్మించాలని ఐసీడీఎస్ నుంచి ప్రతిపాదనలు వచ్చినా అవి నిర్మాణానికి నోచుకోవడంలేదు. నిధులు మంజూరు చేసి భవనాలు నిర్మించాల్సి ఉన్నా తీరని జాప్యం కొనసాగుతోంది.

మంజూరీకే పరిమితం

అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల్ని నిర్మించాలని నిర్ణయించారు. ఐసీడీఎస్ నుంచి సొంత భవనాలు కావాలని ప్రతిపాదనలు పంపారు. వాటిని పరిశీలించి భవనాల నిర్మాణం కోసం నిధుల్ని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఒక్కో భవన నిర్మాణానికి రూ.12 లక్షల చొప్పున ఉపాధి హామీ పథకం నుంచి నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించారు. సంగారెడ్డి జిల్లాలో 75 కొత్త భవనాల్ని నిర్మించాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ నుంచి ప్రతిపాదనలు పంపారు. వాటిని పరిశీలించి కలెక్టర్ ద్వారా నిధులు మంజూరు చేశారు. ఇంత వరకు ఎక్కడ కూడా భవనాల నిర్మాణ పనులు జరగట్లేదు. మెదక్ జిల్లాలోనూ 30 భవనాల వరకు కొత్తవి నిర్మించాలని నిర్ణయించారు. అక్కడ కూడా భవనాల నిర్మాణం విషయంలోల ప్రగతి కనిపించడంలేదు. సిద్దిపేట జిల్లాలోనూ 60 అంగన్వాడీ సెంటర్లకు సొంత భవనాల నిర్మాణం అవసరముందని ప్రతిపాదనలు పంపారు. మూడు జిల్లాల్లోనూ కొత్త భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయి. నిర్మాణ పనులు మాత్రం జరగట్లేదు.

ఇరుకైన అద్దె భవనాల్లో అవస్థలు

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 50 శాతానికి పైగా అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. మొత్తం అంగన్వాడీ కేంద్రాలకు గాను 25 శాతమే సొంత భవనాలున్నాయి. మరో 25 శాతం వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో మగ్గుతున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీ సెంటర్లలో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఇరుకైన గదుల్లోనే పిల్లలు మగ్గుతున్నారు. అక్కడే కూర్చోవడం, అక్కడే భోజనం చేయడం, అక్కడే ఆడుకోవడంతో పిల్లల్ని కట్టేసినట్లు అవుతుందని పలువురు ఆయాలు పేర్కొంటున్నారు. ప్రభుత్వం చెల్లిస్తున్న అద్దెలు చాలకపోవడంతో అద్దె భవనాల యజమానులు వాటికి ఏ చిన్న మరమ్మతులు కూడా చేయించడంలేదు. ఆట స్థలాలుండట్లేవు. అంగన్వాడీ అద్దె భవనాలకు నగరాల్లో అరు వేలు, పట్టణాల్లో రూ.4 వేలు, గ్రామాల్లో వెయ్యి రూపాయల చొప్పున ప్రభుత్వం అద్దెలు చెల్లిస్తుంది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అద్దెలు పెరగట్లేదని యజమానులు ఖాళీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు ప్రతి రోజూ ఇచ్చే ఆహార సరుకులు, పిల్లలు ఆడుకునే వస్తువులు, చదువుకునే పుస్తకాలు, ఇతర వస్తువులన్నీ ఒకే గదిలో ఉండడంతో పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం

లలితకుమారి, ఐసీడీఎస్ అధికారి సంగారెడ్డి

జిల్లాలో కొత్త భవనాల నిర్మాణం అవసరముంది. అందు కోసం ఈ ఏడాదిలో 75 సొంత భవనాలు నిర్మించాలని కోరుతూ ప్రతిపాదనలు పంపాం. వాటిని పరిశీలించి మంజూరు చేశారు. సంబంధిత ఇంజనీరింగ్ విభాగం నుంచి పనులు జరగాల్సి ఉంటుంది. అద్దె భవనాలకు రెగ్యులర్‌గా చెల్లింపులు జరుగుతున్నాయి.

1956 వరకు గవర్నర్‌గా నిజామే.. మరి హైదరాబాద్‌కు విముక్తి ఎలా అయినట్టు?



బీజేపీనే సమాధానం చెప్పాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ

నవతెలంగాణ-జహీరాబాద్

1956 వరకు గవర్నర్‌గా నిజాం ఉన్నాడని.. అలాంటప్పుడు హైదరాబాద్ విముక్తి ఎట్లా జరిగిందో బీజేపీ నాయకులే చెప్పాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ ప్రశ్నించారు. సాయుధ పోరాటాన్ని స్మరించుకుంటూ జహీరాబాద్‌లో కె. నరసింహులు అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఈటి. నరసింహ హాజరై మాట్లాడుతూ.. హైదరాబాద్ సంస్థానంలో నిజాం రాచరిక పరిపాలనకు, భూస్వామ్య పెత్తందారుల ఆధిపత్యాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడారన్నారు. కరువు, కాటకాలు వచ్చి పంటలు పండక పోయినా.. శిస్తు కట్టలేని ప్రజల దగ్గర ఉన్న భూములను బలవంతంగా నాడు పెత్తందార్లు లాక్కున్నా రన్నారు. ఈ ఆధిపత్యం, అణచివేత నుంచి మొదలైన ప్రజా ఉద్యమం సాయుధ తిరుగుబాటుకు దారితీసిందన్నారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో కొనసాగుతున్న భూస్వామ్య వ్యతిరేకపోరాటాన్ని అణచివేయడం కోసం కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానంలోకి తన సైనిక బలగంతో దింపాడన్నారు. ప్రజలు భూస్వాముల నుంచి స్వాధీనం చేసుకున్న లక్షలాది ఎకరాల భూములను, అధికారాలను తిరిగి భూస్వామ్య వర్గానికి కట్టబెట్టడానికి నిజాం ఆస్తుల పరిరక్షణ కోసం అంతర్గతంగా ఒక చీకటి ఒప్పందాన్ని కుదుర్చుకున్నాడన్నారు. ఈ వాస్తవ చరిత్రను ప్రజలకు తెలియనీయకుండా బీజేపీ.. ఈ పోరాటాన్ని ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందువులు తిరుగుబాటు చేశారని తప్పుడు సంకేతాన్ని, చరిత్రను వక్రీకరించి రాజకీయ లబ్ధికి ప్రయ త్నం చేస్తున్నదన్నారు. హైదరాబాద్ సంస్థానం పటేల్ సైన్యంతో విముక్తి, విమోచన అయితే ఎందుకు నిజాం గవర్నర్ పదవిలో ఉన్నాడో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దొరలు, భూస్వాములు చేసిన ఆగడాల గురించి, మహిళలపై వారు చేసిన అత్యాచారాలపై బీజేపీ మాట్లాడకుండా ఉండటం అంటే భూస్వాములకు మద్దతు పలకడమే అన్నారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్ మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాలో సీపీఐ ఆధ్వర్యంలో అనేక భూ పోరాటాలు చేసి భూస్వాముల భూములను పేద ప్రజలకు పంచిన చరిత్ర ఉన్నదన్నారు. ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న పేద ప్రజలకు పట్టాలు ఇవ్వాలని.. అదేవిధంగా అనేక ఏండ్లుగా సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పూజ, ఆనంద్, చిరంజీవి, అశోక్, రాము, దత్తు రెడ్డి, ఆనంద్, సుధాకర్ విశ్వనాథ్ శంకర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

సాయుధ రైతాంగ పోరాటంతోనే వెట్టి నుంచి విముక్తి

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

వెట్టి చాకిరి నుంచి ప్రజలను విముక్తి చేసింది తెలంగాణ సాయుధ పోరాటమేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ అన్నారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన మహత్తర సాయుధ రైతాంగ పోరాటంలో అమరవీరులను స్మరిస్తూ నారాయ ణఖేడ్‌లోని అంబేద్కర్ భవన్‌లో సోమవారం సీపీఐ(ఎం) నారాయణఖేడ్ ఏరియా కమిటీ ఇంచార్జీ నల్లవల్లి రమేష్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా మానిక్ హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో అనేకమంది అమరవీరులు నేలకొరిగారన్నారు. ఆ అమరవీరుల వారసత్వాన్ని ముందుకు తీసుకపోవడం కోసం సీపీఐ(ఎం) కృషి చేస్తున్నదన్నారు. ముఖ్యంగా నాటి పోరాటం హిందూ ముస్లింలకు పంచాయతీ లాగా బీజేపీ సృష్టిస్తున్నదన్నారు. ఆ పోరాటం భూస్వాములకు, జాగీర్దా ర్లకు, నైజాం నవాబులకు వ్యతిరేకంగా సాగిందన్నారు. ఆ పోరాటానికి కమ్యూనిస్టు యోధులు ఎంతోమంది నాయకత్వం వహించి.. తుపాకీ ఎక్కుపెట్టి పోరాడారన్నారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, బందగి వంటి ఎందరో ఎర్రజెండా చేతబూని పోరాడారన్నారు. ఆ పోరాటం అంతా వెట్టి చాకిరికి వ్యతిరేకంగా మట్టి మనుషులు చేసిందని గుర్తు చేశారు. సాయుధ పోరాటంలో ఎర్రజెండా ముద్దుబిడ్డలు కమ్యూనిస్టు కార్యకర్తలు సుమారు 4000 మంది అమరుల య్యారని.. లక్షల ఎకరాల భూ పంపిణీ జరిగిందన్నారు. మూడువేల గ్రామాల్లో ప్రజా రాజ్యాలు ఏర్పడ్డాయన్నారు. విధి లేని పరిస్థితుల్లో నైజాం నవాబు నెహ్రూ యూనియన్ సైన్యాలకు కబురు పంపి లొంగిపోయారన్నారు. నాటి తెలంగాణ ప్రాంతాన్ని నైజాం భారత దేశంలో విలీనం చేసిన తర్వాత సాయుధ పోరాటం ద్వారా పంపిణీ చేసిన భూము లకు పట్టాలు ఇప్పించిన ఘనత కమ్యూ నిస్టులదే అన్నారు. నాటి పోరాటస్ఫూర్తిని నింపేందుకే కమ్యూనిస్టులు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజల ను ఐక్యం చేస్తూ జరిగే ఉద్యమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం), ప్రజా సంఘాల నాయకులు సతీష్, అరుణ్, సంతోష్, కాన్సిరాం, పండరి, బాబు తదితరులు పాల్గొన్నారు.



గుంతల రోడ్డు బాగు చేయాలని రాస్తారోకో

నెల రోజుల్లో రోడ్డు వేయిస్తా...

సెట్విన్ చైర్మెన్ గిరిధర్‌రెడ్డి హామీతో ఆందోళన విరమణ

నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని అల్గోల్ గ్రామంలో గల ఇన్నా కంపెనీ వల్ల రోడ్డు మొత్తం గుంతలమయంగా మారి తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని.. వెంటనే రోడ్డు బాగు చేయాలని కోరుతూ సదరు గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచే గ్రామం నుంచి వాహనాలు వెళ్లకుండా గ్రామంలోకి వాహనాలు రాకుండా రోడ్డుపై బైఠాయించారు. దాంతో ఝరాసంఘం మండలంలోని ఎల్గోయి, పొట్పల్లి గ్రామాల నుండి వివిధ పనుల నిమిత్తం వస్తున్న ప్రయాణికులు ఎక్క డికక్కడ నిలిచిపోయారు. ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో ఘటనా స్థలానికి పోలీసులు వచ్చి.. నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ గ్రామస్తులు ఆందోళన విరమించలేదు. దాంతో సెట్విన్ సర్వీస్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి, పార్లమెంటు నియో జకవర్గం ఇంచార్జి ఉజ్వల్ రెడ్డిలు ఘటనా స్థలానికి చేరుకు న్నారు. సమస్య పరిష్కారానికి తాత్కాలికంగా గుంతల్లో మట్టి పోయిస్తామని.. నెల రోజుల్లో కొత్త రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు. దాంతో గ్రామస్తులు ఆందోళన విరమిం చారు. కంపెనీ విషయాన్ని జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళతామని హామీ ఇచ్చారు. జహీరాబాద్ పట్టణం లోని అంగడిబజార్ నుంచి పొట్పల్లి గ్రామం వరకు నూతన రోడ్డు మంజూరైందని ఈ రోడ్డు పనులను త్వరలోనే ప్రారం భించే విధంగా చర్యలు చేపడతామన్నారు. కాగా హామీ అమలు చేయాలని.. లేనిపక్షంలో తిరిగి ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్నూరు నర్సింలు, రాజు, నా షేర్, పాండు, సుధాకర్, రషీద్, మొగ్లప్ప లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, రంగా అరుణ్ కుమార్, నాగిరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.



గంజాయి విక్రయిస్తున్న అంతరాష్ట్ర ముఠా గుర్తింపు

ఒకరి అరెస్టు

నవతెలంగాణ-జహీరాబాద్



గంజాయి విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను గుర్తిం చి.. ఓ నిందితుడిని పోలీసు లు అరెస్టు చేశారు. జహీరాబాద్ రూరల్ ఎస్సై ప్రసాద్ రావు తెలిపిన వివరాల ప్రకారం..

షేకాపూర్ తాండాకు చెందిన రాథోడ్ హరి అలియాస్ అర్జున్ రాథోడ్, చౌహాన్ అర్జున్, చౌహాన్ విజయ్, పవర్ వేణు, చౌహాన్ సతీష్ అలియాస్ కిరణ్ అనే వ్యక్తులు ఓ ముఠాగా ఏర్పడి.. కొత్తగూడెం ఒరిస్సా బార్డర్ ఏరియాల్లో బీదర్ నుంచి నిషేధిత గంజాయి తీసుకువచ్చి జహీరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. కాగా పోలీసులకు నమ్మదగిన సమాచారం రావడంతో.. హుగ్గెల్లి గ్రామ శివారులోని షాలిమార్ హోటల్ వెనుకగల శిరీష వెంచర్‌లో ఆ ముఠా చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి గంజాయి అమ్ముతుండగా దాడి చేశారు. పోలీసులు చూడగానే నలు గురు వ్యక్తులు పరారయ్యారు. కాగా రాథోడ్ హరి అలియాస్ అర్జున్ రాథోడ్‌ను పోలీసులు పట్టుకు న్నారు. అతని వద్ద నుంచి సుమారు 5 కిలోల గంజాయి ప్యాకెట్లను స్వాధీ న పర్చుకు న్నారు. ఆ ఐదుగురి వ్యక్తులపై జహీరాబాద్ రూర ల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. రాథోడ్ హరి అలియాస్ అర్జున్ రాథోడ్‌ను రిమాండ్‌కు పంపినట్టు ఎస్ఐ చెప్పారు. అలాగే గతంలో రాథోడ్ హరి మరియు చౌహాన్ సతీష్ అలియాస్ కిరణ్‌లపై కొత్తగూడెం జిల్లా మణుగూరు పోలీస్ స్టేషన్‌లో కూడా గత జూన్‌లో గంజాయి కేసు నమోదు అయిందన్నారు. అప్పటినుంచి వారు పరారీలో ఉన్నారన్నారు. త్వరలోనే నిందులందరినీ అరెస్టు చేస్తామన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

నవతెలంగాణ-పుల్‌కల్

నవరాత్రులలో భాగంగా స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో వినాయకునికి సోమవారం ఘనంగా నిమజ్జనానికి బయలుదేరారు కలిసివాసులు కోలాటాలతో నృత్యాలు చేస్తూ అంగరంగ వైభవంగా స్వామివారిని నిమజ్జనానికి తరలించారు. ముఖ్యంగా చిన్నారులు పలువురకాల నృత్యాలు చేస్తూ ప్రజలకు ఆకర్షింప చేశారు దీంతో మహిళలు అధిక సంతోషం వ్యక్తం చేశారు దీంతో తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథునికి తుది వీడుకోలు పలికారు. గణపతి విగ్రహానికి సింగూరు ప్రాజెక్టు వద్ద నిమజ్జనం చేశారు నిమజ్జంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పుల్కల్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న చింతా గోపాల్

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట పట్టణంలో జై భజరంగ్ సేవాసంఘ్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ చింత గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలతో అందర్నీ సుభిక్షంగా చూడాలని ఆ గణనాథుడికి కోరుకున్నానని తెలిపారు. అదేవిధంగా నేడు జరిగే నిమర్జనం శాంతియుతంగా జరపాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్, డాకూరు అశోక్ గౌడ్, బీఆర్ఎస్ 19 వార్డ్ ఇంచార్జ్ బరాడి శివ, చిల్ల మల్లన్న, కోట పృథ్వీరాజ్,పరిగి శ్రీనివాస్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సంగారెడ్డి

2

మంగళవారం | 17 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

ఉభ చెరువుకట్టకు వినాయకసాగర్‌గా పేరు ప్రతిపాదన

నవతెలంగాణ-సదాశివపేట



స్థానికంగా గల ఉభచెరువు కట్టకు వినాయక్ సాగర్‌గా పేరు ప్రతిపాదించి.. కట్టకు ప్రత్యేక స్థానాన్ని నెలకోల్పాలని సోమవారం రోజున సామూహిక వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్మెన్ అపర్ణ శివరాజ్ పాటిల్‌కు కలిసి విన్నవించారు. దానికి మున్సిపల్ చైర్మన్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రవీంద్రనాథ్ రాందాస్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు,మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, పవన్ కుమార్ గౌడ్ ఉత్సవ కమిటీ సభ్యులు, మునిపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్, చిల్ల మల్లన్న, బీఆర్ఎస్ నాయకులు,నాగన్న, సంతోష్, డాకూరు అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



తన్వీర్‌కు షేక్ షాబుద్దీన్ జాతర ఆహ్వానం

నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని శాఖాపూర్ గ్రామంలో గల షేక్ షాబుద్దీన్ తుర్కీ జాతర ఉత్సవాల్లో పాల్గొనాలని టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ ఆహ్వానించినట్టు ఉత్సవ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ దిన్ తెలిపారు.శాఖాపూర్ గ్రామంలోని సుప్రసిద్ధ చరిత్రాత్మక నేపథ్యం కలిగిన హాజరత్ షేక్ శహబొద్దిన్ తుర్కీ 674వ ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకుని ఆహ్వానం అందజేసినట్టు చెప్పారు. కాగా తప్పకుండా వస్తానని తన్వీర్ తెలిపారు. ఆహ్వానించిన వారిలో అబ్దుల్ రావుఫ్, అరిఫ్ అలీ,శహబొద్దిన్, షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత కార్యక్రమాలు దిగ్విజయం చేయాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నేటి నుంచి వచ్చే నెల 2 వరకు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛతా కార్యక్రమాలను దిగ్విజయం చేయాలని ఎంపీడీవో రాజశేఖర్ పిలుపునిచ్చారు. అన్ని గ్రామాల్లో ప్రజలు, యువకులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలను పంచాయతీ సెక్రెటరీ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. రోజువారీగా సఫాయిమిత్ర సురక్ష, ఒక నిర్దిష్ఠ విషయంపై చిన్న రచన, ఇంటింటి అవగాహన, పోటీ రాత పరీక్షలు, పెయింటింగ్, క్రికెట్, షటిల్, గ్రామసభలు, స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.



ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని పలు కాలనీల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జిన్నారం మాజీ జెడ్పీటీసి కొలను బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొలను రవిందంర్ రెడ్డిలు కేబీఆర్ కాలనీ, బీరప్ప బస్తీ, చర్చిబస్తి, వైయస్సార్ కాలనీ, పోచమ్మ బస్తీ, గాంధీ నగర్, మల్లన్న బస్తీ, వెంకట్ రెడ్డి నగర్, ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదకార్యక్రమంలోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.



మాలమహానాడు జహీరాబాద్ డివిజన్ అధ్యక్షునిగా దిలీప్

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మాల మహానాడు డివిజన్ అధ్యక్షునిగా బూడిది పాడు దిలీప్ కుమార్, కార్యదర్శిగా వడ్డీ ధనరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు జిల్లా అధ్యక్షులు ఏ.మల్లేష్ ప్రకటించారు. జహీరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో జిల్లా ఉపాధ్యక్షులు దీపక్ ఆకాశ్ అధ్యక్షతన కార్యకర్తలతో సోమవారం సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం దివివిజన్ కమిటీ ఎన్నిక చేసి ప్రకటించారు. డివిజన్ అధ్యక్షులుగా బర్దిపాద్ దిలీప్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా వడ్డీ ధనరాజ్, ఉపాధ్యక్షుగా కల్బెమల్ శివ కుమార్, కోశాధికారిగా శెంశలపూర్ రజినీ కాంత్, సలహాదారులుగా గౌతం మొగులయ్యను ఎన్నుకున్నారన్నారు. ఈ మావేశం లో జిల్లా కమిటీ సభ్యులు దేవయ్య, అనంతయ్య ,గౌతమ్ మొగులయ్య, చందు మార్షల్ హైకోర్టు న్యాయవాది, డిశ్రీనివాస్, గాయకుడు రాంచందర్ భీమ్ వంశీ, నర్సింలు రామతీర్థ్,దశరథ్,రాములు హుగెల్లి,కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



వినాయక మండపం దగ్గర అన్నదానం

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలో డేంజర్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం దగ్గర సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించి లడ్డు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. బస్తీ ప్రజలందరూ అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా విగ్రహాన్ని సదాశివపేట పట్టణం గుండా ఊరేగింపు నిర్వహించి.. నేడు నిమజ్జనం చేయనున్నట్టు యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు జీర్లపల్లి అజయ్ చుక్కల చింటూ, సతీష్ దుర్గ శ్రీహరి ఉదయ్ చుక్కల ప్రవీణ్ కంకోల్ చింటూ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్సైని సన్మానించిన విలేకర్లు

నవతెలంగాణ-కోహిర్

మండలంలోని కోహిర్ పోలీస్ స్టేషన్లో నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఎస్సై సతీష్‌ను మండల రిపోర్టర్లు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ రిపోర్టర్ నర్సింలు, తయా బువల్లి కృష్ణ, విలయత్ అశోక్, జాయదల్లి సంగన్న, మాజీద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛత హీ సేవా'లో ప్రతీ ఒక్కరిని భాగస్వాములు చేయాలి

- కలెక్టర్ క్రాంతి వల్లూరు
- నేటి నుంచి అక్టోబర్ రెండు వరకు అన్ని గ్రామాల్లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

నేటి(మంగళవారం) నుండి వచ్చే నెల రెండు వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. స్వచ్ఛతాకి భాగీ దారి కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత ప్రతిజ్ఞ, మానవహారాల ఏర్పాటు, గ్రామసభ నిర్వహణ,తల్లి పేరుతో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటడం, విద్యార్థులకు స్వచ్ఛత కార్యక్ర మాలపై వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించడం, ఇంటింటికి తిరిగి స్వచ్ఛత కార్యక్రమాలపై అవగాహన కల్పించడం, స్వచ్ఛతరన్ యువజన సంఘాల సమావేశాలు, క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వచ్ఛత హీ సేవా సంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా, సంగీతం పోటీలు, పాటల పోటీలు, డ్రాయింగ్ వాల్ పెయింటింగ్ పోటీలు, సంప్రదాయ నృత్య ప్రదర్శన పోటీలు, వ్యాసరచన, చేతివృత్తుల ప్రదర్శన, సంప్రదాయ ఆటల పోటీలు, వ్యవసాయ అనుబంధ రంగాల వారిని ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసేలా పోటీల నిర్వహణ లాంటి కార్యక్ర మాలు, 15 రోజుల పాటు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించాలని అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో గ్రామంలో ని అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేయాల న్నారు. ఈ కార్యక్రమాల విజయవంతం కోసం అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓ లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామీణ అభివృద్ధి శాఖ సిబ్బంది, ఎస్ హెచ్ జి మహిళా సంఘాల సభ్యులు,ఉపాధి హామీ సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రజలందరి భాగస్వామ్యంతో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు.

గీతం స్కాలర్ శిరీష బండికి డాక్టరేట్

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని బండి శిరీష డాక్టరేట్ అర్హత సాధించారు. 'ఫోటోల్యూమిని సైన్స్ అధ్యయనాల కోసం రేర్ ఎర్త్ డోప్ట్ నానోఫాస్ఫార్ సంశ్లేషణ, లక్షణం' అనే అంశంపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ డాక్టర్ కె.ఫణి రాజా, సహ-మార్గదర్శి డాక్టర్ పీవీ. నాగేంద్రకుమార్‌లు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడిం చారు. ఈ పరిశోధనలో వివిధ ఫాస్పేట్ ఆధారిత నానోఫా స్ఫార్ సంశ్లేషణ, లక్షణాలను అన్వేషిస్తుందని, భద్రత, శక్తి పెంపకం వంటి వాటిని మార్చగల సామర్థ్యం కలిగి ఉందని వారు తెలియజేశారు. ఈ అధ్యయనం, మిశ్రమ- ఫాస్ఫేట్-ఆధారిత నానోఫాస్ఫార్ రూపొందించడంపై దృష్టి పెట్టిం దని, మరీ ముఖ్యంగా రేర్ ఎర్త్ అయాన్-డోప్ట్ ఫాస్పర్లను, వాటి ప్రకాశాన్ని పెంచడం కోసమన్నారు. ఈ పరిశోధనలో 980 ఎన్ఎం ఇన్ ఫ్రారెడ్ ప్రకాశించే ఈ నానోఫా స్ఫార్‌లు ప్రదర్శించిన బలమైన ఉద్గారాలు, స్పష్టమైన ఆకుపచ్చ, ఎరుపు ఉద్గారాలను ఉత్పత్తి చేస్తాయని, 50 ఎన్ఎం కంటే తక్కువ కణ పరిమాణాలతో సంశ్లేషణ చేయబడిన ఫాస్పర్ లు, ట్యూన్ చేయదగిన ఉద్గార లక్షణాలను ప్రదర్శిస్తాయన్నారు. తమ పరిశోధనలు పాస్‌పేట్ ఫాస్పర్‌లో లక్షణాలలో గణనీయమైన మెరుగుదలను అందిస్తాయని, వివిధ ఆప్టో ఎలక్ట్రానిక్ అప్లికే షన్లను మెరుగుప రచడంలో వాటి సామర్థ్యాన్ని ప్రదర్శిస్తాయని తెలిపారు.శిరీష సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్‌డి పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవి ద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీ ఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మోరహర్ రెజా రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాసకులు, సిబ్బంది పలువురు ఆమెను అభినందించారు.

గణనాథుని శోభాయాత్రకు సర్వం సిద్ధం

- అవాంచనీయ సంఘటనలు జరగకుండా 1200 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లా వ్యాప్తంగా నేడు అధిక సంఖ్యలో జరగనున్న వినాయక శోభాయాత్ర, నిమజ్జనాలకు సర్వం సిద్ధం చేశామని.. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సుమారు 1200 మంది పోలీసులతో ప్రత్యక్ష బందోబస్తు ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గంలో కరెంట్ వైర్ లేకుండా సంభందిత శాఖల ద్వారా తొలగించడం జరిగిందన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా రోడ్డు డైవర్షన్ చేస్తున్నామన్నారు. పలు ప్రధాన కూడళ్లలో, మజీదులు, దర్గాలలు, చర్చీల పై రంగులు (గులాల్) పడకుండా ఎతైన బారికేడ్స్‌తో పాలితిన్ కవర్లను ఏర్పాటు చేశామన్నారు. శోభాయాత్రను వీక్షించడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రధాన కూడళ్లలో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిమర్జనం జరిగే చెరువులు, కుంటల వద్ద నీళ్లలోనికి దిగకుండా బారికేడ్స్ ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. విగ్రహాలను నిమర్జనం చేయడానికి క్రేన్ లను అందుబాటులో ఉంచామన్నారు. ప్రమాదవశాత్తు అనుకోని ప్రమాదం జరిగితే.. తక్షణం స్పందించడానికి గజ-ఈతగాళ్లను అందుబాటులో ఉంచి నట్టు చెప్పారు. డీఎస్పీ స్థాయి అధికారితో సబ్-డివిజన్ల వారీగా బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు. గణేష్ ఉత్సవ కమిటీ, మండప నిర్వాహకులు పోలీసు వారికి సహకరించాలని సూచించారు. అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు తక్షణం గుంపును చెదరకొట్ట డానికి స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్విక్‌రియాక్షన్ టిమ్స్ సిద్ధంగా ఉంటాయన్నారు.

శోభాయాత్ర, నిమజ్జన సమయంలో పాటించాల్సిన సూచనలు :

1. ఊరేగింపులో దీజేలకు అనుమతిలేదు. నిబం ధనలు ఉల్లంఘిస్తే..దీజేలను సీజ్ చేయడంతో పాటు, సంభందిత నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామన్నారు.
2. విగ్రహాలను తీసుకెళ్లే వాహనాల్లో ఆయుధాలు, మందుగుండు సామగ్రి, టపాకాయలు, మండే స్వభావం కలిగిన పదార్థాలు అనగా పెట్రోలు, డీజిల్ పెట్టొద్దన్నారు.
3. విగ్రహాలను తీసుకెళ్లే వాహనాల, డ్రైవర్లపూర్తి వివరాలు పోలీసు వారికి తెలియజేయాలి. వాహనం మంచి కండిషన్‌లో ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు.
4. నిమజ్జనంలో పాల్గొనే వారు ఎలాంటి మత్తు పదార్థాలు సేవించకుండా నిర్వాహకులు జాగ్రత్తపడాలన్నారు.
5. ఎలాంటి వదంతులను నమ్మకూడదు, ఏదైనా సమాచారం తెలిసినా, అసత్య ప్రచారాలు చేసినా అలాంటి వ్యక్తుల వివరాలను దయల్ 100 ద్వారా లేదా సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలన్నారు.
6. ఊరేగింపులో కుంకుమ, గులార్ మొదలైన రంగులను దారిన పోయే వారిపై చల్లకూడదన్నారు.



ఏషియన్ కాలనీలో వినాయక లడ్డూకు రూ.2.80లక్షలు

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్పూర్ మున్సిపాల్టీలోని ఏషియన్ కాలనీలో వినాయకుని లడ్డూను రూ.2.80లక్షలకు భక్తులు శ్రీనివాస్-అపర్ణలు వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని లడ్డూ దక్కడం సంతోషంగా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఏషియన్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కరించాలని ఎంపీకి కార్పొరేటర్ వినతి



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మెదక్ ఎంపీ రఘు నందన్ రావు నివాసానికి వెళ్లి కార్పొరేటర్ పుష్ప నగేష్ వినతి పత్రం అందజేశారు. డివిజన్లో ఉన్న పోస్ట్ ఆఫీసు తీసేయడంతో ప్రజలు చాల ఇబ్బంది పడుతున్నారని తెలిసి పోస్ట్ కార్యాలయం మరల పెట్టాలని, అలాగే ఎంఎంటిఎస్ సర్వీస్ రెగ్యులర్ చేయాలని.. అలాగే రామచంద్రాపురం శ్రీనివాస్ నగర్ కాలనీ ఐదుగుళ్ల పోచమ్మ ఆలయ ఆవరణంలో ఉన్న ప్రైమరీ స్కూల్ శిథిలావస్థకు చేరిందని.. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేసి నూతన భవనం నిర్మించడానికి కృషి చేయాలని వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ సానుకులంగా స్పందించి అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపినట్లు కార్పొరేటర్ అన్నారు. అలాగే ఒకసారి రామ చంద్రాపురం డివిషన్లో పర్యటించాలని కార్పొరేటర్ కోరగా త్వరలోనే పర్యటిస్తా అని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఐలాపూర్ ఐలేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వెట్టి నుంచి విముక్తి కల్పించింది కమ్యూనిస్టులే

నవతెలంగాణ-పటాన్‌చెరు



వెట్టి నుంచి ప్రజలకు విముక్తి కల్పించింది.. తెలంగాణ సాయుధ పోరాటానికి అసలు సిసలైయిన వారసులు కమ్యూనిస్టులేనని సాయుధ రైతాంగ పోరాటం గురించి మాట్లాడే హక్కు బీజేపీకి లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య అన్నారు. సీపీఐ(ఎం)పటాన్‌చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా వార్షికోత్సవ సభను పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక్ భవన్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రాణాలు బలిదానం చేసి.. తెలంగాణ ప్రాంతంలో జాగిర్దారులు భూస్వాముల వద్ద ఉన్న లక్షల భూములను పేదలకు పంచారన్నారు. తెలంగాణ ప్రాంతంలో 4,000 మంది ప్రాణాలను బలిదానం చేశారని.. 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి పెట్టారన్నారు. 3500 గ్రామాలను వెట్టి నుంచి విముక్తి కల్పించారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని బీజేపీ.. సాయుధ పోరాటాన్ని వక్రీకరించి దుర్మార్గమైన పద్ధతికి వొడిగట్టిందన్నారు. సాయుధ పోరాటం హిందూ, ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని విమర్శించారు.నాటి పోరాట స్ఫూర్తిని నింపేందుకే కమ్యూనిస్టులు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేస్తూ జరిగే ఉద్యమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పాండు రంగారెడ్డి, అర్జున్, రాజు, విష్ణు, ఆంజనేయులు, గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి,సురేష్, నరసింహ రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

నిమజ్జనాలకు ఇబ్బందుల్లేకుండా చర్యలు

నవతెలంగాణ-జహీరాబాద్



వినాయక నిమజ్జనాలకు ఏ విధమైన ఇబ్బందులు జరగకుండా అన్ని ఏర్పాట్లను చేసినట్టు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జహీరాబాద్ పట్టణంలోని వినాయక ప్రతిమలను నిమజ్జనానికి తరలించేందుకు తమ సిబ్బంది, పోలీస్ అధికారులు కలిసికట్టుగా పనులు నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటికే వివిధ శాఖల అధికారుల సమన్వయంతో రోడ్లపై గుంతలు మూయించామన్నారు. చెట్లను తొలగించడం.. విద్యుత్ వైర్లను సక్రమపరచడం లాంటి కార్యక్రమాలను కూడా పూర్తి చేశామన్నారు. నారింజ డ్యాం వద్ద తమ సిబ్బంది క్రేను సాయంతో నిమజ్జనం చేసేందుకు ఏర్పాటు చేశామ న్నారు. నేటి ఉదయం నుండే విగ్రహాలను నిమజ్జనానికి తరలిస్తే సాయంత్రం వరకు పూర్తిస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించ గలుగుతామన్నారు. ఇప్పటికే పట్టణంలో 9 రోజులకు నిమజ్జనం చేసే విగ్రహ మండపాల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. విగ్రహాలను నిమజ్జనం కు తరలించిన అనంతరం మండపం వద్ద ఏర్పాటు చేసిన పువ్వులు అలంకరణ వస్తువులను మున్సిపల్ కాలవల్లో పడేయకుండా ఎక్కడికక్కడ సంచుల్లో నింపి పెడితే తమ సిబ్బంది వాటిని తరలిస్తుందని విజ్ఞప్తి చేశారు.

నాయీ బ్రహ్మణులను ప్రభుత్వమే ఆదుకోవాలి



నవతెలంగాణ-పుల్కల్

యేండ్ల తరబడి నుంచి నాయీ బ్రహ్మణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ నాగభూషణం అన్నారు. స్థానికంగా సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమంతు గారి శివకాంత్‌నాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రాజారామ్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పుల్కల్ ఉమ్మడి మండలంలోని నాయీ బ్రహ్మణులు రెక్కాడితే కానీ కడుపునిండా తినలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. ప్రతీ కులానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు పెడుతున్నా.. నాయీ బ్రాహ్మణులకు ఎందుకు పెట్టట్లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్పందించి తమ వృత్తిదారులకు బ్యాంకుల్లో రుణాలను మంజూరు చేయాలన్నారు. అలాగే రాజకీయాల్లోనూ సముచిత స్థానం కల్పించాలన్నారు. ప్రతీ నాయీ బ్రాహ్మణునికి వారికి కావాల్సిన పనిముట్లు ఉచితంగా అందించాలన్నారు. అలాగే ఉచిత విద్యుత్తు వెంటనే అమలు చేయాలన్నారు. నాయి బ్రాహ్మణుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం రాజారాం మాట్లాడుతూ.. నాయీ బ్రాహ్మణులకు రాజకీ యాల్లో తగిన గౌరవం ఇవ్వాలన్నారు. బ్యాంకుల్లో ఎలాంటి షరతులు లేకుండా రుణాలు మంజూరు చేయాలన్నారు. అనంతరం నాయీ బ్రాహ్మణుల సంఘం పుల్కల్ ఉమ్మడి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా రాజు, అధ్యక్షులుగా ఎం.హరీష్ మిన్పూర్, ఉపాధ్యక్షులుగాఎం.ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎం ప్రభాకర్, పుల్కల్ సంయుక్త కార్యదర్శిగా ఎం సత్యనారాయణబస్వాపూర్, కోశాధికారిగా ఎం. అంజయ్య మిన్పూర్,ముఖ్య సలహాదారులుగా రాజయ్య, శేఖర్, బిక్షపతి, రాజు,బాలరాజ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ముద్దంగుల ఎల్లయ్యకు ఉత్తమ సేవారత్న అవార్డు



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిదిలోని బొంతపల్లి గ్రామానికి చెందిన వడ్డె ముద్దంగుల ఎల్లయ్యకు ఉత్తమ సేవారత్న అవార్డును హైదరాబాద్‌లో అందజేశారు. సమాజం మార్పు కోసం గోసి గొంగడేసి వేలాది వేదికలపై కళాప్రదర్శనలు ఇచ్చారు. బాల కార్మిక వ్యవస్థ, కుటుంబ నియంత్రణ, వరకట్నం నిర్మూలన, పొదుపు స్వయం సహాయక బృందాలపై, మహిళా హక్కు లు, విద్యా, ఆరోగ్యం, మాత శిశు సంక్షేమం, గర్భిని స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, ముర్రుపాలు తల్లిపాల ప్రాముఖ్యత, కిశోర బాలికలు బాల్య వివాహాలు వంటి మహిళా చైతన్యం పై తన పాటలతో, పల్లె సుద్దులతో, నృత్యాలతో నాటికలతో, ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. అందుకు ఆయన్ను గుర్తించి ఇంటర్నెషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రాష్ట్ర సేవా రత్న అవార్డును హైదరాబాద్ పిస్తా హౌస్ బంకెట్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. కాగా రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీతలు, జర్నలిస్టులు, పోలీసుశాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతిని ధులు , సంగీత జానపద కళాకారులు రచయితలు, అంగన్ వాడి ఆశ వర్కర్లు, యువ జన సంఘాల సభ్యులు, లాయర్లు, ఉపాధ్యాయులు సామాజిక సేవకులను గుర్తిస్తూ సత్కరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు డాక్టర్ హెచ్ ఎండి ముజాహిద్ , నేషనల్ చైర్మన్ షోయబ్, రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రెహమాన్, రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ జహీర్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

కొన్యాలలో ఘనంగా స్త్రీల మైత్రి ఆరాధన

నవతెలంగాణ-హత్నూర

మండల పరిధిలోని పాస్టరేట్ కొన్యాలలో చిట్కుల్ కాసాల పాస్టరేట్ గురువులు రెవ అమృతయ్య, రెవ కాంతారావు, రెవ సామెల్ ఆధ్వర్యంలో స్త్రీల మైత్రి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాక్య సందేశం అందజేశారు. స్త్రీలు కుటుంబాన్ని నడిపే శక్తులుగా సమాజం పట్ల ప్రేమాభిమానాన్ని చూపాలన్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో కొన్యాల పేస్టారేట్ కమిటీ సభ్యులు బి మనోహర్, పి సుధాకర్, జి వీరయ్య, బి అనంతరావు, ఏం నర్సింలు, కే ప్రభు, ఏసు, మోహన్, వెంకటయ్య, దేవరాజ్, పద్మారావు, శీను, ప్రసాద్, అమృత, అమృత రావు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నాగల్గిద్ద మండల పరిధిలోని ఏస్గి గ్రామంలో సోమవారం మహమ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబి వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఊరి మధ్యలో నుంచి స్థానిక మసీదు వరకు ఊరేగింపు నిర్వహించారు. మస్జిద్ వద్ద గ్రామ ముస్లింల ఆధ్వర్యంలో ప్రార్థన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు రహీమ్, ముస్లిం మత పెద్దలు ఇబ్రాహీం సాబ్, మహ మూద్ మియా , హు స్సేన్ సాబ్, మహబూబ్ యువకులు, సమీయొద్దీన్, మైపుజ్ , మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన ఎంఐఎం ఖేడ్ అధ్యక్షులు..

ఈనెల 20న జరగనున్న మిలాద్-ఉన్-నబీ వేడుకల ఏర్పాట్లను నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మొహీద్ పటేల్, మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్, మిలాద్ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. అనంతరం దర్గా మసీదు వద్ద పరిశుభ్రత, లైటింగ్ ఇతర తగిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మొహీద్ పటేల్ మాట్లాడుతూ.. మసీదుల వద్ద పరిసుభ్రత, లైటింగ్ తగిన సదుపాయాలు అందించాలని నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్ర మంలో మిలాద్ కమిటీ సభ్యులు, ఎంఐఎం నాయకులు మోహెద్ మేజర్, షేక్ అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

పుల్కల్ : మండల వ్యాప్తంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయమే మసీద్‌ల్లో చిన్నా పెద్ద అందరూ ప్రార్థనలు చేశారు.



ఘనంగా మిలాద్ ఉన్ నబి

మండల కేంద్రంలో ముస్లిం సోదరుల భారీ ర్యాలీ

నవతెలంగాణ-మనోహరాబాద్



ముస్లిం సోదరుల పవిత్ర పండగ అయిన మిలాద్ ఉన్ నబి పండగను సోమవారం మనోహ రాబాద్ మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగ చేసుకోవడం జరిగింది స్థానిక మసీదు నుంచి రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించినారు. అనంతరం అక్కడే సామూహిక భోజనాలు కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మసీదు పెద్దలు ఎండి జావేద్ పాషా. అజీజ్ ఖాన్ షర్ఫుద్దీన్. రఫీక్. ఉస్మాన్. ఫహీం రజాక్. సమద్. మోయిజ్ సమీయోద్దీన్ షరీఫ్ తదితరులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యుత్ ఆర్టిజన్స్‌కు కన్వర్షన్ చేయాలి

- విద్యుత్ ఆర్టిజన్ భూమయ్య

నవతెలంగాణ-నిజాంపేట



విద్యుత్ ఆర్టిజన్స్‌కు గత ప్రభుత్వం మోసం చేసిందని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి విద్యుత్ ఆర్టిజన్స్‌ను కన్వెన్షన్ చేయాలని విద్యుత్ ఆర్టిజన్ భూమయ్య అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ సంస్థలో 23,667మంది కార్మికులు ఉన్నారని గ్రేడ్ రూపంలో విడదీసి ట్రాన్స్కో, జెన్కో, డిస్కం,సంస్థలు వెట్టి చాకిరి చేయించుకుంటున్నాయని ఆరోపించారు. అనేక పోరాటాలు చేసినకాంట్రాక్టర్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తామని గత ప్రభుత్వం చెప్పి మోసం చేసిందన్నారు. ఈ ప్రభుత్వమైన స్పందించి విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించి ఖాళీ పోస్టులను ఆర్టిజన్స్‌తో భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.


సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ- చేగుంట



చేగుంట పట్టణ కేంద్రానికి చెందిన రామకృష్ణకు మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్ సోమవారం రూ.25 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని చాలా అభివృద్ధి చేశానని, ప్రజలకు ఏ ఆపద వచ్చినా తమ వంతు సహాయంగా ఆదుకుంటానని తెలిపారు.

లక్ష్మాపూర్‌లో లక్ష వెయ్యి రూపాయలు పలికిన లడ్డు



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మక్కా లక్ష్మాపూర్ గ్రామంలో విద్యార్థి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద లడ్డు వేలంలో లక్ష వెయ్యి రూపా యలకు వేలం పాట పాడి బైండ్ల నవీన్ వినాయకుని లడ్డును దక్కించు కున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా రికార్డు ధరలో నవీన్ లడ్డూను వేలం పాట పాడి తీసుకున్నారని వినాయక మంటప నిర్వహకులు, గ్రామస్తులు పేర్కొన్నారు.

వినాయక మండపం వద్ద అన్నదానం

- దాతలు బోండ్ల బిక్షపతి, కిషన్



నవతెలంగాణ-చేగుంట

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేగుంట పట్టణ కేంద్రం రైల్వే స్టేషన్ రోడ్డు శ్రీ వెంకటేశ్వర టెంపుల్ వద్ద వినాయక విగ్రహం ఏర్పాటు చేశారు. సోమవారం చేగుంట పట్టణానికి చెందిన బోండ్ల బిక్షపతి, లతావత్ కిషన్‌లు అన్నదాతలై మండ పం వద్ద శ్రీ వెంకటేశ్వర యూత్ ఆధ్వర్యంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాతలు బోండ్ల బిక్షపతి, కిషన్లు మాట్లాడుతూ చేగుంట పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, ప్రతి ఇంట సుఖశాంతులు వెలసిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు భాను,సంతు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేట గ్రామాల్లో సోమవారం వినాయక నిమజ్జనాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై వినాయకులను ఉంచి పట్టణ పురవీధుల గుండా ఊరేగింపుగా భజనలు కీర్తనలు చేస్తూ యువకులు నృత్యాలు చేస్తూ నిమజ్జనానికి తరలించారు. నిమజ్జనంలో కార్యక్రమంలో మహిళలు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పెద్ద శంకరంపేట సమీపంలోని తిరుమలాపూర్ చెరువులో వినాయక నిమజ్జనం చేశారు.

వినాయకుని వద్ద కుంకుమార్చనలు అన్నదానం



నవతెలంగాణ -తూప్రాన్

పట్టణంలోని గాంధీ యూత్ వినాయకుని వద్ద కుంకుమార్చనలు, గణపతి పూజ సంకీర్తనలు, భక్తిశ్రద్ధలతో అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, ఎంపీపీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ సోమవారం నిర్వహించారు. షలాక రాజేశ్వర శర్మ పంతులు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గాంధీ యూత్ వినాయకుడు కుంకుమార్చనలు, భజనలు, పుష్పార్చనలు, ప్రత్యేక పూజలు, చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కౌన్సిలర్లు కోడిప్యాక నారాయణ గుప్తా, భగవాన్ రెడ్డి, గాంధీ యూత్ సభ్యులు ప్రజా ప్రతినిధులు, చుట్టుపక్కల గ్రామస్తులు, గాంధీ కాలనీ నివాసులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పాలన దినోత్సవాన్ని పండగ వాతావరణంలో నిర్వహణ

- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





నవతెలంగాణ - హవేలి ఘనాపూర్

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా మినిట్ టు మినిట్ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించనున్న వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించడానికి మినిట్ టు మినిట్ షెడ్యూల్ తయారు చేశామని, అట్టి షెడ్యూల్ ప్రకారం ముందుకు పోతున్నామన్నారు. వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండరెడ్డి ప్రభుత్వం నియమించిందని తెలిపారు. ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథిచే జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఉదయం 9 గంగలకు ఐడీఓసీ కార్యాలయానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, కలెక్టరేట్ ఏవో యూనస్, తహసిల్దా లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీని పట్టించుకోని అధికారులు

- అసలు స్పెషల్ ఆఫీసర్ ఉన్నట్టా లేనట్టా..??



నవ తెలంగాణ-టేక్మాల్

టేక్మాల్ మండలంలో వివిధ గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. పంచాయతీల్లో పాలకవర్గాలు లేకపోవడం,స్పెషల్ ఆఫీసర్ల, పట్టించుకోకపోవడంతో పల్లెల్లో చాలా సమస్యలు తిష్ట వేశాయి. వాతావరణ మార్పులు, ముసురు వర్షాలు, పరిసరాల పరిశుభ్రత లోపం, దోమలు పెరగడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. డెంగ్యూ, టైఫాయిడ్, వైరల్ ఫీవర్‌కేసులు పెరుగుతున్నాయి. టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లుపేట గ్రామం లోని ఎస్సీ కాలనిలో మోరి నిర్మాణం లేక ఇళ్ల మధ్య లో నుంచి మురుగు నీరు ప్రవహిస్తుంది. దీంతో ప్రక్కన ఉన్న ఇల్లు పందికొక్కులకు నిలయంగా మారింది. కాలువ నిర్మిచమని ఎన్ని సార్లు అధికారులకు, కాంట్రాక్టర్‌లను కోరినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురికి కాల్వను నిర్మించాలని ఎస్సీ కాలనీవాసులు కోరుతున్నారు. గ్రామ పంచాయతీ, పారిశుధ్య సిబ్బంది సరిగా విధులు నిర్వహించడం లేదు. ఈ కారణంగా గ్రామాల్లో పరిశుభ్రత కరువైంది. మోరీలు సరిగా శుభ్రం చేయకపోవడంతో చెత్తా చెదారం పేరుకుపోయి మురికి నీరు నిల్వ ఉంటోంది. కొద్ది రోజులుగా వర్షాలు కురువడడంతో గ్రామాల్లో ఇంటర్నల్ రోడ్ల మీద ఏర్పడ్డ గుంతల్లో, ఇళ్ల మధ్యన ఉన్న ఖాళీ ప్రదేశాల్లో వర్షపు నీరు నిల్వ ఉండి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా తయారయ్యాయి. ఇదివరకు వానాకాలం రాగానే దోమల నివారణ మందు పిచికారీ చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు.

పెరాలసిస్ బాధితుడికి అండగా నిలిచిన ఎం.ఎస్.అర్ ఫౌండేషన్

- రూ.30వేలు నగదు సహాయం
- ఎమ్మెస్సార్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఎం.శశిధర్ రెడ్డి
- నవతెలంగాణ కథనానికి భారీ స్పందన

నవతెలంగాణ-తూప్రాన్

నవతెలంగాణ స్పందన



మున్సిపల్ పరిధిలోని పోతరాజుపల్లికి చెందిన గోపి వేణుగోపాల్ టోల్ గేట్‌లో ఉద్యోగం నిర్వహిస్తుండగా అనారోగ్యంతో పక్షవాతం వచ్చి కదులలేని విధంగా మంచానికే పరిమితం అయ్యాడు. విధి వక్రీకరించి ఆ కుటుంబం రోడ్డున పడింది. ఆర్థిక సంక్షోభంతో పూట గడువలేని కడుదయనియమైన స్థితిలో ఉన్న ఆ కుటుంబ సభ్యులకు ఎమ్మెస్సార్ ఫౌండేషన్ తరపునా చైర్మన్ డాక్టర్ ఎం.శశిధర్ రెడ్డి మానవత్వం చాటి చేయుతను అందించారు. వేణుగోపాల్ దీన స్థితి గతులు తెలుసుకున్న ఎమ్మెస్సార్ ఫౌండేషన్ తరపున చైర్మన్ డాక్టర్ ఎం.శశిధర్ రెడ్డి సోమవారం తన మిత్ర బృందంతో వేణుగోపాల్ ఇంటికి చేరుకుని రూ.30 వేల నగదు సహాయం అందించడమే కాక అతని కుమారుణ్ణి ప్రయోజకున్ని చేసే గురుతర బాధ్యతను తీసుకున్నారు. అతని విద్యభాసానికి కావల్సిన ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెస్సార్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఎం.శశిధర్ రెడ్డి మాట్లాడుతూ తమ స్వచ్ఛంధ సంస్థ ఎమ్మెస్సార్ ఫౌండేషన్ తరపున మానవతా దృక్పథంతో చేయుత అందించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇలాంటి అర్హులైన వారికి తమ అండదండలు ఎప్పటికీ ఉంటాయని తెలిపారు. ఇంకా దాతలు ముందుకు వచ్చి వేణుగోపాల్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్సార్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఎం.శశిధర్ రెడ్డి తోపాటు వంశిధర్ రెడ్డి, రహీమ్, దీక్షిత్ రెడ్డి, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి

- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి వినతి పత్రం
- ఎస్‌జీటీయు రాష్ట్ర అధ్యక్షులు మైపాల్ రెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని రాష్ట్ర ఎస్‌జీటీయు అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని పదోన్నతుల్లో బీఈడీ, డీఈడీ, కామన్ సీనియార్టీతో అరత గల ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని కోరారు. పూర్వ ప్రాథమిక విద్యను ప్రాథమిక పాఠశాలకు అనుసంధానం చేయాలని జాతీయ నూతన విద్యా విధానం అమలుపరుస్తున్న క్రమంలో ప్రాథమిక స్థాయిలో తరగతి గది ఒక ఉపాధ్యాయుడు ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు ఉండాలని విజ్ఞప్తి చేశారు. సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానమును అమలు పరచాలని తదితర సమస్యలు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వాటిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం దిశగా కృషి చేయాలని కోరారు. కేంద్ర హెూమ్ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ తప్పకుండా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పిస్తామని, కామన్ సీనియార్టీతో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎన్‌సీటీ నిబంధనలలో సవరణ ద్వారా పోస్టుల పదోన్నతులు కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీటీయు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మధుసూదన్ రావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ జిల్లా ప్రత్యక్ష ప్రధాన ఊకంటి విజయేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ రిజర్వేషన్ కోట పెంచుకుందాం

- వాటాలు పంచుకుందాం
- గుర్రాల శ్రీనివాస్



నవతెలంగాణ-నిజాంపేట

ఎస్సీ రిజర్వేషన్ల కోట పెంచుకుందాం వాటాలు పంచుకుందామని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా నిజాంపేట మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీల రిజర్వేషన్ కోట పెంచుకుందాం వాటాలు పంచుకుందామన్నారు. ఎస్సీ కులాలలో మాల మాదిగలు కలిసి రిజర్వేషన్ కోట పెంచుకోవడానికి కలిసి పోరాటాలు చేయాలన్నారు. ఎస్సీ ఉపకులాలు సంచార జాతుల వారికి కూడా సరైన వాటా దక్కాలని జనాభా పెరుగుతున్నప్పటికీ రిజర్వేషన్లు మాత్రం పెంచడం లేదన్నారు. ఎస్సీ ఉపకులాలలోని అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలని రిజర్వేషన్ కోటా సరిపోవడం లేదని జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ శాతం సరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకోసం నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ శాతం పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మాల మహానాడు మాదిగ రిజర్వేషన్ పోరాట నాయకత్వాలు ముందుకు వచ్చి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉత్తమ కుమార్ రెడ్డి కమిటీ సమగ్ర న్యాయ విచారణ జరిపి ఎస్సీ కులాలకు సరియైన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

మృతుని కొడుకు పేరున రూ.25 వేలు ఫిక్స్ డిపాజిట్

- మెదక్ ఎమ్మెల్యే



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధిలోని జప్తి శివనూర్ కాశ్య తాండాకు చెందిన షేక్ యాకూబ్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మృతుని కొడుకు షేక్ మోతీ పాషా పేరున రూ.25 వేలు ఫిక్స్ డిపాజిట్ చేయించారు. సోమవారం ఎంఎస్ఎస్ఓ అధ్యక్షుడు రుక్మొద్దిన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పాస్ బుక్కును మృతుని భార్య యాకూబ్‌బీకు అందించారు. ఈ సందర్భంగా రుక్మొద్దిన్ మాట్లాడుతూ మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా ఎంతో మంది నిరుపేద, బాధిత కుటుంబాలను ఆదుకున్నారన్నారు. బాధితులకు, అభాగ్యులకు ఆదుకోవడంలో రోహిత్ రావు ఎల్లప్పుడూ ముందుంటారని, తన వంతు సహాయ సహకారాలు అన్ని వేళలా అందిస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ షేక్ షరీఫ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాంద్ పాషా, పాల్గొన్నారు.

అలరించిన మ్యాజిక్ ప్రదర్శన



నవతెలంగాణ-సిద్దిపేట

శ్రీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ గణేష్ నగర్ వారి ఆధ్వర్యంలో సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మాట్లాడే బొమ్మ, మ్యాజిక్, గేమ్స్ ద్వారా మిమిక్రీ కళాకారుడు రమేష్ భక్తులను అలరించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 64 కళలో మ్యాజిక్ కళ ఒకటని, కళలు మరుగున పడకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన మిత్రులందరికీ, జీఎస్ఆర్ ఈవెంట్స్, శ్రీ ఫ్రెండ్ యూత్ అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

వీరభద్రనగర్‌లో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి పట్టణంలోని వీరభద్రనగర్‌లో భారీ వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ప్రతి రోజు ప్రత్యేక పూజలతో పాటు ఆదివారం హెూమం నిర్వహించారు. సోమవారం మహిళలు, యువకులు భక్తిశ్రద్ధలతో భక్తి గీతాలను ఆలపించారు. కోలాట ప్రదర్శన నిర్వహించారు. అన్నదాన ప్రసాద వితరణ కావించారు.



హైడ్రా

హైడ్రాతో మొదలైన హైదరాబాద్ రక్ష(ణ)
ఆక్రమించిన బడాబాబులకు కలిగేలా శిక్ష(ణ)
పైసలిచ్చి పర్మిషన్ తెచ్చుకుని కట్టుకుంటే
పడరాని బాధలను హైడ్రా(మా)తో పడుతుంటే
నిలదీసుడు ఏందో నిందించుడు ఏందో
మార్పు అనేది మొదలెడితే విమర్శించుడు ఏందో
అన్ని కాలాలు అందరి రో(రా)జులు ఒకలా ఉండ(రు)వు
ఆక్రమించిన స్థలాలను ఊరికే ఉపేక్షించ(రు)వు
చేతులు కాలాక ఆకులెందుకు పట్టడం
చేయరాని పనులతో ప్రభుత నెందుకుతిట్టడం
కబ్జాల వల్లనేగా ఊళ్ళు చెరువయ్యేది
చెరువులన్నీ నగరాలను దారుణంగా ముంచెత్తేది
పట్టణాల్లో మొదలైంది పల్లెలను చేరాలి
పారుతున్న నీరంతా కాలువల్లోనే పారాలి
నిజం, మంచి ఎపుడూ చేదుగానే ఉంటాయి
నీటి బాధ/వ్యధ తీర్చంగ తిప్పలు ఎదురవుతుంటాయి
బాధ్యతున్న చోటనే బాధలు మొదలవుతాయి
బాగు చేద్దా మనుకుంటే బదనాంలు ఎదురవుతాయి
వాన నీళ్ల,వరద నీళ్ల ఇళ్ళను తాకొద్దంటే
బఫర్ జోన్,సేఫ్ జోన్ తప్పక పాటించుటే
కూల్చినట్టి,రాల్చినట్టి పనులెపుడూ బాధలే
పైస పైస కూడబెట్టి కట్టినట్టి మేడలే
నేల కొరిగే గోడలల్లో శ్రమ,సంపద దాగుండు
నీళ్ల పోయే దారినొదల,నగరం బాగుండు



ఎం.ఆర్.మూర్తి
కవి,రచయిత
చేర్యాల 9866202991
నవతెలంగాణ-చేర్యాల

బీసీల కులగణన చేయడం హర్షణీయం

- బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం



నవతెలంగాణ-చేర్యాల

బీసీల కులగణన చేయడం హర్షించదగ్గ విషయమని కులగణనతో బీసీలకు ఎంతో మేలు జరుగుతుందని బీసీ సంఘం జిల్లా నాయకులు శివల్ల రాజయ్య, బోయిని రాజు అన్నారు. చేర్యాల మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీ కులగణన బీసీలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో బీసీ కులగణన తీర్మానం చేయడం హర్షణీయమని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తోనే బీసీ కులగణన సాధ్యమైందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కేటాయించడంతో వెనుకబడిన బీసీ కులాలకు ఎంతో మేలు జరుగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎంకి, బీసీ సంక్షేమ శాఖ మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్ బండారి కనకయ్య, బీసీ సంఘం నియోజకవర్గ నాయకులు అందె అశోక్, ఆరే సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

సలామ్ మిలాదున్నభి చిత్రం అవిష్కరన

- ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం



నవతెలంగాణ-సిద్దిపేట

మిలాదున్నభి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో సోమవారం "సలాం మిలాదున్నభి" చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. అందరికి మిలాదున్నభి ముబారక్ తెలియజేస్తూ, పండుగలు మానవాళిని సంస్కృతికి పుణరంకితం చేసి, మానవ జీవితాలను కళావంతం చేస్తాయని అన్నారు. మిలాదున్నభి మహాప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పుట్టినరోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబీనారుస్తుం, నైరూప్య చిత్రకారులు సహీంరుస్తుం, ఎండి రహీమ్, మొహ్మద్ సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసిన ఎస్టీటీయూ బృందం



నవతెలంగాణ-వర్గల్

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కరీంనగర్ లో వారి నివాసంలోని ఎస్టీటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యం మర్యాదపూర్వకంగా కలిశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సెకండరీ గ్రేడ్ టీచర్లకు ఓటు హక్కు కల్పించాలి అని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఓటు హక్కు అంశం తమ దృష్టిలో ఉంది అని తప్పనిసరిగా ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించే బాధ్యత తనది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు శ్రీధర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సుధాకర్ వర్గల్ మండలం అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, మొహినుద్దీన్ పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంకు డీజే అనుమతి లేదు

- గజ్వేల్ సీఐ బి.సైదా



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

వినాయక నిమజ్జన కార్యక్రమంలో డిజేలు పెట్టరాదని జిల్లా పోలీస్ కమిషనర్ నుంచి ఆదేశాలు జారీచేశారని గజ్వేల్ సీఐ బి.సైదా అన్నారు. సోమవారం వినాయక నిమజ్జనం ఆర్గనైజేషన్లకు డిజేలు పెట్టవద్దని సూచించారు. ఈ సందర్భంగా సిఐ సైదా మాట్లాడుతూ వినాయక నిమజ్జనాల్లో డీజెలకు అనుమతి లేదని గుర్తుకు చేశారు. చాలా మంది వృద్దులు, వయస్సు పైబడిన, చిన్నపిల్లలు, ఆరోగ్య సమస్య ఉన్నవారు డీజే శబ్దాలతో చాలా రకాలుగా ఇబ్బందులు పడుతారన్నారు. గుండెనొప్పి వచ్చే అవకాశం ఉన్నందని, శబ్ద కాలుష్యం పెరిగే అవకాశం ఉన్నందని డీజేలు ఉపయోగించరాదన్నారు. ఆ ఉద్దేశంతోనే ప్రభుత్వం పోలీస్ కమిషనరేట్లకు డీజీల అనుమతులు ఇవ్వకుండా ఆదేశాలు జారీ చేశారన్నారు. పోలీసుల సలహాలు సూచనలు పాటించి సహకరించాలని కోరారు. ఎవరైనా డీజేలు పెడితే చట్ట ప్రకారం కేసు నమోదు చేసి, సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గణపతి నిమజ్జనాలకు డీజే అనుమతి లేదు

నవతెలంగాణ-వర్గల్

గణపతి నిమర్జనాలకు డీజేల అనుమతి ఎవ్వరికి లేదని గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. డీజే పెట్ట డంతో చిన్నపిల్లలకు, వృద్ధులకు, అనారోగ్య సమస్యలు వస్తాయని, గుండె జబ్బులు ఉన్నవారికి ఇబ్బందులు ఏర్పడే అవకాశాలు ఉంటాయని డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. భక్తులు సహకరించి ఆరోగ్యకరమైన వాతావరణంలో గణపతి నిమజ్జనాలు నిర్వహించాలని కోరారు. ఎవరైన డీజే పెట్టి నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఏర్పాటు చేసిన వద్దనే నిమజ్జనం



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని గణేష్ నగర్ హనుమాన్ టెంపుల్ వద్ద ఏర్పాటుచేసిన మట్టి గణపతి ప్రతిమను, అక్కడనే 108 కలశములతో నిమజ్జనం చేసినట్లు ఆలయా పూజారి వెంకటరమణ చార్యులు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గణపతి హెూమం, కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. పర్యావరణంను పరిరక్షించడం కోసం మట్టి గణపతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు నిమజ్జన కార్యక్రమంలో భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

అరికెపూడి గాంధీ వాఖ్యలు అర్థరహితం

- మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్



నవతెలంగాణ-మర్కుక్

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ,ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై చేసిన వాక్యలు అర్ధ రహితమని మర్కుక్ మాజీ సర్పంచ్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ లు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మర్కుక్‌లో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ లో గెలిచి కాంగ్రెస్ పార్టీ కి , సీఎం రెవంత్‌కి అమ్ముడు పోయిన వ్యక్తి ఆరికె పూడి గాంధీ అన్నారు. అధికార పార్టీలో చేరి ప్రతి పక్షం పై దాడి చేయటం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సీఎం రేవంత్ రెడ్డిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



నవతెలంగాణ-నంగునూరు

ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు సీఎం రేవంత్ రెడ్డి మాటలు వ్యక్తి గత మనోభావాలు దెబ్బతినే విధంగా ఉన్నాయని ఖండిస్తూ బీఆర్ఎస్వీ మండల నాయకులు సోమవారం రాజగోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ మండల కోఆర్డినేటర్ తప్పెట పర్శరాములు మాట్లాడుతూ.. గాంధీ భవన్‌లో హరీశ్ రావు పై వ్యక్తి గత దుర్భాషలు చేస్తూ, బీఆర్ఎస్ నాయకులు చంకనాక పోయారా అంటూ ఇలా అడ్డగోలుగా మాట్లాడం బీఆర్ఎస్ , బీఆర్ఎస్వీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. సోమవారం రాజ గోపాల్ పేట ఎస్సై ఎం.డి.అసీఫ్‌కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అకుబత్తిని రాము,ఆనగోని పర్శరాములు గౌడ్, చింటూ గౌడ్, ఇమ్రాన్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజ్ఞాపూర్ మాజీ కారోబార్ మృతి



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్ మేజర్ గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు కారోబారుగా పనిచేసిన బాష్మియా సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి, స్థానిక కౌన్సిలర్ మరికంటి వరలక్ష్మి కనకయ్య , కాంగ్రెస్ నాయకులు వెంకట్రాంరెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ప్రజ్ఞాపూర్ లో బాష్మియా ఇంటికి వెళ్లి ఆయన మృతికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ మేజర్ గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు భాష్మియా కరో బారుగా ప్రజలకు సేవలు అందించినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం ఆయన కుమారుడు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగంగా పాషా పనిచేస్తున్నట్లు వారు చెప్పారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఇటీవల ఆకాల మరణం చెందిన బొయినీ నాగరాజు, ఎర్రోళ్ల మల్లయ్య కుటుంబా లకు మిరుదొడ్డి టీచర్స్ అసోసియేషన్ తరుపున చెరో రూ.5వేలు చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం కృష్ణ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అసోసియేషన్ అండగా వుంటుందని, దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరారు. బాధ్యత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ర్యాకం మల్లేశం, రామచంద్రం, రాజు, శివకుమార్‌లు పాల్గొన్నారు.

తెగుళ్ల బారిన పత్తి పంట

- సన్నగిల్లుతున్న రైతుల ఆశలు
- అధిక వర్షాభావ పరిస్థితులే కారణం
- దిగుబడి తగ్గనున్న తెల్ల బంగారం
- పెట్టుబడి రాని దుస్థితి నెలకొందని రైతుల ఆవేదన



నవతెలంగాణ-బెజ్జంకి

పత్తి పంట సాగుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతులకు నిరాశే మిగలునుంది. వానా కాలం పంట సాగులో ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పత్తి పంటకూ ఊహించని విధంగా ప్రకృతి కన్నెర్ర చేయడంతో తెల్లబంగారంపై పెట్టుకున్న ఆశలు ఆవిరైనట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి పత్తికి ధర అధికంగా ఉన్నప్పటికీ దిగుబడి లేక పెట్టుబడులైనా వస్తాయో లేదోనని మదనపడుతున్నారు. మండలంలో సుమారు 11వేల ఎకరాల్లో రైతులు పత్తి పంట సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులు గణాంకాలు చెబుతున్నాయి. మండలంలో అధికంగా నల్లరేగడి భూములు ఉండటంతో పాటు గతేడాది ఆశించిన దిగుబడి రాకపోవడంతో ఈసారి రైతులు పత్తి సాగుపై గంపెడాశాలు పెట్టుకున్నారు. పంట ఏపుగా పెరిగి కాయ పట్టే సమయంలో అధిక వర్షాలతో పంట ఎదుగుదల్లేక తెగుళ్ల బారిన పడి దిగుబడి తగ్గిపోయిందని రైతులు వాపోతున్నారు. గత ఏడాది ఎకరాకు పది క్వింటాళ్లకు పైగా దిగుబడి రాగా ఈసారి ఎకరాకు అయిదు క్వింటాళ్లు దిగుబడి వచ్చే పరిస్థితిలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. మార్కెట్‌లో పత్తి పంటకు ధరున్నా పంట దిగుబడి లేకుండా పోయి పెట్టుబడులు రాని పరిస్థితి నెలకొందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి పంట సాగుకు ఎకరాకు రూ.20 వేలకు పైగా పెట్టుబడులు పెట్టి కౌలుకు తీసుకొని పంట సాగు చేసిన తమ పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని పలువురు రైతులు మదనపడుతున్నారు. గత రెండేళ్ల క్రితం పత్తి పంటకు గులాబి రంగు పురుగు సోకి నష్టాల పాలు చేయగా ఈసారి అధిక వర్షాభావంతో ఎర్రపురుగు వైరస్ సోకి దిగుబడి తగ్గిపోయే దుస్థితి నెలకొందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం పంట బీమా అమలు చేసి రైతులను అదూకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వం పంట బీమాను అమలు చేయాలి



ఎన్నో వ్యయప్రసాలకు ఒర్చుకుని పంటలు సాగు చేస్తున్న రైతుల పరిస్థితి ఎప్పుడూ అగమ్యగోచరంగా మారుతోంది. అధిక వర్షాల వల్ల పత్తి పంట ఆశించిన దిగుబడి రాని పరిస్థితి నెలకొంది. పంట బీమాను ప్రభుత్వం అమలు చేసి రైతులను అదూకోవాలి.

లోకటి రవి, రైతు రామసాగరం


నీరు నిలిచిన పంటల్లో ఎర్ర పురుగు



నీరు నిలిచిన పత్తి పంటలో ఎర్ర పురుగు ఆశించే అవకాశాలుంటాయి. మోనోక్రోటోఫోస్ 1.6 మిల్లి లీటర్ ఒక లీటర్ నీరు లేదా ఫిప్రోనిల్ 2 మిల్లి లీటర్ లేదా థయా మితక్సమ్ 0.2 గ్రా.లీటర్ నీటిలో తగు మోతాదులో కలిపి పిచికారీ చేయాలి.

సంతోష్, ఏఓ బెజ్జంకి

లక్షల్లో పెట్టుబడి..దిగుబడి అంతంతే..



ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల పత్తి పంట సాగు ఆశించిన దిగుబడి రావడం కష్టమే. మూడేకరాల స్వంత పట్టా భూమితో పాటు మరో ఏడేకరాలు కౌలుకు తీసుకుని పత్తి పంట సాగు చేశాను. ఎకరాకు రూ.లక్షలు కౌలు చెల్లించి రూ.లక్షలు పెట్టుబడి పెట్టి పదేకరాల్లో పత్తి పంట సాగు చేశాను. లక్షల్లో పెట్టుబడులే తప్ప..పంట దిగుబడి అంతంత మాత్రమే. పత్తి పంటకు ఎర్ర తెగుళ్లు సోకి ఆశించిన దిగుబడి రావడం కష్టమే. ప్రభుత్వం పత్తి రైతులను అదూకూనేల ప్రత్యేక చోరవ చూపి పరిహారం అందించాలి.

బోనగిరి గుండయ్య, రైతు బెజ్జంకి.

అన్ని రంగాల్లో 19 వ వార్డు అభివృద్ధి

- కౌన్సిలర్ గుంటుక శిరీష రాజు ప్రత్యేక దృష్టి





నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది. గత నాలుగున్నర ఏళ్లుగా కౌన్సిలర్ గుంటుక శిరీష రాజు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేస్తున్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్, హరీశ్‌రావు, ప్రతాప్ రెడ్డి దృష్టి పెట్టి నిధులు మంజూరు చేశారు. యువ నేత గుంటుకు రాజు సతీమణి శిరీష తొలిసారిగా కౌన్సిలర్గా ఎన్నికై వార్డు అభివృద్ధిపై ప్రత్యేక ముద్ర ఉండేవిధంగా చేశారు. వచ్చే ఏడాది జనవరి 26తో పదవి కాలం ముగుస్తున్నందున కౌన్సిలర్ వార్డులో జరిగే అభివృద్ధి ప్రతి విషయంలో శ్రద్ధ చూపుతున్నారు. ముఖ్యంగా వార్డులో మౌలిక సదుపాయాలు కల్పించారు. మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా ఇంటింటికి తాగునీరు సమస్య లేకుండా పరిష్కారం చేశారు. అంతేకాకుండా ఏ సమస్య ఉన్నా తక్షణమే స్పందిస్తూ సమస్య ఉన్న ఇంటికి వెళ్లి తెలుసుకొని పరిష్కరించారు.దశాబ్దాల కాలంలో నిర్మించిన మురికి కాల్వలను తొలగించి వాటి స్థానంలో కొత్తవి నిర్మించారు. కొన్నిచోట్ల సీసీ రోడ్లు ఏర్పాటు చేశారు. మరి కొన్ని చోట్ల ఇంకా సీసీ రోడ్లకు ప్రతిపాదించి టెండర్లు పూర్తి చేశారు. పదవి కాలం ముగిసే లోపు వాటిని పూర్తి చేస్తామని చెప్తున్నారు. వార్డులో పురాణాత్మకంగా ఉన్న విద్యుత్ స్తంభాలను ఇటీవల తొలగించి కొత్తవి బిగించారు. తరచుగా లో వోల్టేజ్ తో పాటు గాలివానకు తెగిపోయి ప్రమాదంగా మారిన వాటిని పరిశీలించి తొలగించారు.వార్డులో ఆసరా పింఛన్లు, కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్, రంజాన్ పండుగకు బట్టల పంపిణీ, పేదలకు సాయం, సీఎం సహా నిధి చెక్కులు, రైతు బీమా, కార్యకర్తలకు సంబంధించిన ప్రమాద బీమా, బీసీ బంధు తదితర పథకాలను అమలు చేసేలా స్థానికంగా కౌన్సిలర్ శ్రద్ధ చూపారు. ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధి మార్గం ఉండేలా చూశారు. బాధిత కుటుంబాలకు అండగా నిలబడి సహాయం అందించారు. కుల మతాలకు అతీతంగా పేద కుటుంబాలకు కష్టసుఖాలో నిలబడుతున్నారు.



అభివృద్ధి పనులు ఇవే

మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో చేపట్టిన అభివృద్ధి పనులు ఈ విధంగా ఉన్నాయి. సుమారు రూ.80 లక్షల నిధులతో సీసీ రోడ్లను వేయించారు. 5వ, 19వ వార్డుల పరిధిలో వచ్చే వర్గల్ కమాన్ నుంచి సంగాపూర్ వరకు సెంట్రల్ లైటింగ్ రూ.కోటి 20 లక్షలు కేటాయించి లైటింగ్ బిగించారు. దీంతో రాత్రిపూట గజ్వేల్ నుంచి సంగాపూర్, వర్గల్ వరకు ప్రయాణించే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేశారు. చేనేత సహకార సంఘం వద్ద రూ. 9.5 లక్షలతో సీసీ రోడ్డును ఏర్పాటు చేయగా అదే వార్డులో మరో రూ.10 లక్షలతో రవీందర్ రెడ్డి ఇంటి వద్ద సమీపంలోనే సీసీ రోడ్డును ఏర్పాటు చేశారు. ఏడు లక్షలతో మురికి కాలువలను నిర్మాణం చేపట్టారు. సుమారు ఐదు లక్షలతో భారత్ నగర్లో సీసీ రోడ్లు వేయించారు. రూ.3 లక్షల నిధులతో పైప్లైన్ నిర్మాణం చేపట్టి తాగునీటి సమస్యను పరిష్కరించారు. వార్డులో కల్వర్టుల మరమ్మతులు రూ. 4 లక్షల నిధులతో చేపట్టారు. సంగాపూర్ రోడ్ లో రూ.15 లక్షల నిధులతో రోడ్డును వేయించారు. వార్డులో అందరికీ మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకొచ్చారు.

వార్డులో

తన సొంత వార్డు(19)లో కౌన్సిల్ గుంటుకు శిరీష రాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ బీమా చెక్కులను నలుగురికి పంపిణీ చేశారు. సీఎం సహా నిధి చెక్కులు 15 మంది వరకు అందించారు. బీసీ బంధు 14 మందికి అందించారు. మైనార్టీ కుట్టుమిషన్లు 42 మందికి అందించి ఉపాధి పొందేలా చూశారు. అనాధ పిల్లలకు డబుల్ బెడ్ రూమ్ కేటాయించడం కాకుండా రూ.2 లక్షల చెక్కును అందించారు. ఇంకా అనేక కార్యక్రమాలతో ప్రజలతో మమేకమవుతున్నారు.

అభివృద్ధి ప్రధాన లక్ష్యం

రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన తాము అభివృద్ధి చెయ్యాలని లక్ష్యంగా ముందుకు సాగుతున్నాము. గతంలో గజ్వేల్ మండల్‌కు తల్లి గుంటుకు అనసూయ మల్లేశం జడ్పీటీసీగా, గజ్వేల్ మేజర్ గ్రామపంచాయతీ వార్డు మెంబర్‌గా, గుంటుకు మల్లేశం సేవలందించినట్లు వారు గుర్తు చేశారు. అంతేకాకుండా గజ్వేల్ మేజర్ గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు పలుసార్లు వార్డు మెంబర్గా తండ్రి గుంటుకు మల్లేశం ప్రజలకు సేవలు అందించినట్లు చెప్పారు. ప్రజా సేవ కోసమే తాము ముందు ఉంటామని వారు పేర్కొన్నారు. ప్రజలతో ఎన్నుకోబడినప్పుడు వారికి కష్టసుఖాలు ఉండడమే తమ కుటుంబం లక్ష్యమని అందుకే దశాబ్దాల కాలంగా తాము రాజకీయాల్లో కొనసాగుతున్నామని వారు చెప్పారు. రానున్న కాలంలో ప్రజా సేవ కోసం ముందుంటామని చెప్పారు. ఎన్నికల అప్పుడే రాజకీయం ఉంటుందని ఎన్నికల తర్వాత పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

-కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు



గజ్వేల్లో నిమజ్జనం ప్రారంభం



నవతెలంగాణ-గజ్వేల్

మున్సిపల్ కేంద్రమైన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలో వినాయక నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. వినాయక మండప ఉత్సవ కమిటీకి పోలీసు వర్గాలు ఇచ్చిన గడువు ప్రకారం చిన్న చిన్న, కొన్ని పెద్ద గణపతులను నిమజ్జనం చేశారు. కాగా మున్సిపల్ పరిధిలో సోమవారం, మంగళవారం, బుధవారంతో వినాయక నిమజ్జనాలు పూర్తయ్యే అవకాశముంది. ఒక్కొక్క వార్డులో దాదాపు పదికి మించి ఏర్పాటు చేసుకున్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసుకొని వినాయకులను కొలువుదీర చేశారు. తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయకులను నిమజ్జనం చేస్తున్నారు. పోలీసులు బందోబస్తు మధ్యన నిమజ్జనాలు కొనసాగుతున్నాయి. గజ్వేల్ ఏసీపీ మహేందర్ రెడ్డి, గజ్వేల్ సిఐ సైదా తో పాటు మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య ఆధ్వర్యంలో శాంతియుతంగా గజ్వేల్ ప్రాంతంలో వినాయక నిమజ్జనం కొనసాగుతుంది. డీజేకు అవకాశం ఇవ్వకుండా ముందుగానే ఉత్సవ కమిటీలకు సూచించడం జరిగింది. పాండవుల చెరువు, ఊర చెరువులను అధికార యంత్రాంగం పరిశీలించి ఏర్పాట్లు చేసింది. సోమ, మంగళ ,బుధవారాల్లో పెద్ద విగ్రహాలు నిమజ్జనం చేస్తున్నందున భారీ బందోబస్తులను కూడా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో ఉన్న శ్రీనివాస్ నగర్‌లో విద్యార్థులు వినాయకుని ఏర్పాటు చేసుకోగా అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనేక సంస్కృతి , ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. సమాజంలో పిల్లలు మంచి చెడులు అర్థం చేసుకునే విధంగా సృజనాత్మక కార్యక్రమాలు చేపట్టారు. శ్రీనివాస్ నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో కాలనీవాసులు ఐలాపురం మంగా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మరికొన్ని చోట్ల..

మరికొన్ని చోట్ల విద్యార్థులు ఆటపాటలు నిర్వహించారు. కళాకారులతో వినాయక మండపాలు తొమ్మిది రోజులుగా 9 రకాలుగా కార్యక్రమాలు చేపట్టారు. అన్నదాన కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ ఇంచార్జి ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి, వైస్ చైర్మెన్ జకీర్, కమిషనర్ గోల్కొండ నరసయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఒంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్, మాజీ మున్సిపల్ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, మాజీ వైస్ చైర్మెన్ అరుణ, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు నేతి సంతోష్ గుప్తా , మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, పలువురు కార్యకర్తలు నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యంశాల్లో చేర్చాలి

- విద్యకు పునాది లాంటి ప్రాథమిక పాఠశాలలను నిర్లక్ష్యం చేయడం తగదు
- టీపీటీఎఫ్ అక్బర్ పేట భూంపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాస్




నవతెలంగాణ-మిరుదొడ్డి

తెలంగాణ రైతన్న సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలు చేర్పించాలని టీపీటీఎఫ్ అక్బర్ పేట భూంపల్లి మండలం అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ భూస్వామ్య విధానాలను వ్యతిరేకిస్తూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చేపట్టిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను భావితరాలకు తెలిసేందుకు పాఠ్యంశాల్లో చేర్చాలన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి రజాకార్ల తూటాలకు బలి అయిన వీరులపల్లె, పోరాటాల పురిటి గడ్డ, మన సిద్దిపేట జిల్లా దూల్మిట్ట మండలంలోని వీర భైరాన్ పల్లిని పర్యాటక కేంద్రంగా మార్చాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన అనభేరి ప్రభాకరరావు, దొడ్డి కొమురయ్య, రావి నారాయణరెడ్డి, షేక్ బందగీ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలా దేవి, కొమురం భీమ్, చిట్యాల ఐలమ్మ, ముఖ్దుం మొహియుద్దీన్ లాంటి ఎందరో తెలంగాణ అమరుల చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. ఇంతకు ముందు ప్రకటించిన పదివేల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేసి, కామన్ సీనియారిటీ ప్రకారం డీఎడ్, బీఎడ్ వారితో కలిపి పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రతి తరగతికి ఒక తరగతి గది , ప్రతి తరగతికి టీచర్ ఉండాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించి ఉన్నత పాఠశాలలో మాదిరిగా ప్రతి ప్రాథమిక పాఠశాలకు డిజిటల్ బోర్డ్ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐఎఫ్‌పీ)లను ఇవ్వాలని తెలిపారు. ఉద్యోగ ఉపా ధ్యాయులకు గుదిబండగా మారిన సీపీఎస్, యూపీ ఎస్‌లను రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పర్తింపజేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57 ను 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు అమలు చేయాలని అన్నారు. స్థానికత కోల్పోయిన 317 జి.ఓ. బాధితులందరికి న్యాయం చెయ్యాలన్నారు. ఎస్జీటీ లకు ఉపాధ్యాయు ఎంఎల్‌సీ ఓటు హక్కును కల్పించి పెండింగులో ఉన్న 4 డీఏలను వెంటనే మంజూరు చెయ్యాలి. ఈ-కుభేరులో ఉన్న బిల్స్ ను వెంటనే మంజూరు చేయాలని డిమాడ్ చేశారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మెన్ గోలి సంతోష్ గుప్తా



నవతెలంగాణ-గజ్వేల్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మెన్ గోలి సంతోష్ అన్నారు. గజ్వేల్ రెడ్డి ఎంక్లేవ్ కాలనీ లో మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో మట్టి గణపతి మండపంలో గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణపతి మండప నిర్వాహకులను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేసిన గోలి సంతోష్, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ మల్లేశం, లయన్ దొంతుల సత్యనారాయణ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి విశేష పూజలు నిర్వహించిన రెడ్డి ఎంక్లేవ్ కాలనీ వాసులు అభినందనియులు అని అన్నారు. మట్టి గణపతిని ఏర్పాటు చేసినందుకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతి అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ఎంక్లేవ్ కాలనీ అధ్యక్షుడు జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, కోశాధికారి యాదవ రెడ్డి, పాల్గొన్నారు.

గణపతి ఉత్సవ కమిటి సభ్యులకు బహుమతి అందజేత



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ 20వ వార్డ్ వాసవి వినాయక్ నగర్‌లో మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో గణపతిని ఆరాధిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం, కృషి చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న కమిటీ సభ్యులకు సోమవారం సేవా స్వచ్ఛంద సంస్థ చైర్మెన్ జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యుడు రాష్ట్రపతి అవార్డు గ్రహీత దేశబోయిన నర్సింలు ఆధ్వర్యంలో వాసవి వినాయక్ నగర్ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులకు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వల్ల మానవాళికి హాని కలుగుతుందని, మట్టి గణపతిని పూజిస్తే శ్రేష్టమని ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమంలో స్టీల్ ప్లేట్లు స్టీల్ గ్లాసులు ఉపయోగించడం శుభ పరిణామమని వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వాడకుండా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహంకాళి శ్రీనివాస్, అత్తెల్లి లక్ష్మయ్య, ఉప్పల కృష్ణమూర్తి, అల్లాడి శ్రీనివాస్, కమిటీ సభ్యులు, భక్తులు, పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థి ఉదార హృదయం

- చదువుకున్న పాఠశాలకు ఏటా రూ.లక్ష విరాళం
- పూర్వ విద్యార్థి జెట్టి మల్లేశం నిర్ణయం



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

తాను చదువుకున్న పాఠశాలలో మౌలిక వసతుల మెరుగుదలకు విద్యార్థులు చదువులో రాణించేలా ప్రోత్సహించడానికి తన వంతుగా రూ.లక్ష నగదును పాఠశాల సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి, చార్టెడ్ అకౌంటెంట్ జెట్టి మల్లేశం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రకటించిన మేరకు రూ.లక్ష చెక్కును తోటి విద్యార్థులతో కలిసి సోమవారం తడ్కపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎంకు అందజేశారు. పాఠశాలలో 1995-96లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. మల్లేశం మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు తన వంతు సాయం చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి తన ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. ప్రతి ఏటా రూ.లక్ష పాఠశాలకు ఇవ్వనున్నట్టు తెలిపారు. ఇలా పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల బాగోగులు చూసుకోవడానికి ముందుకు విద్యార్థు లకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ఉదార హృదయంతో పాఠశాల అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన మల్లేశంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు. సువర్ణ, లత, పాల్గొన్నారు.

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-రాయపోల్

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నగరి ప్రీతంను సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశామని దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మద్దెల స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజలు బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే విధంగా ఉంటుందని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నగరి ప్రీతం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని దళితుల అభివృద్ధి కోసం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసి అభివృద్ధికి పాటుపడాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దొమ్మాట గ్రామ అధ్యక్షులు స్వామి, కాంగ్రెస్ నాయకులు మద్దెల శ్రీకాంత్, గుగులోత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి

- సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణ



నవతెలంగాణ-సిద్దిపేట

ఆపదలో ఉన్నవారికి అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవిపల్లికి చెందిన లచ్చయ్యకు రూ. 60వేల చెక్కును అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిది కానీ, ఎల్ ఓ సీలు కానీ తమ దృష్టికి తీసుకువస్తే, వెంటనే జిల్లా ఇంచార్జి మంత్రి కొండ సురేఖతో మాట్లాడి, ప్రభుత్వం నుంచి సహాయ సహకా రాలు అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అంజిరెడ్డి, రాజేశం గౌడ్, రాగుల అశోక్, అంబటి విట్టల్, పాల్గొన్నారు.

ఆకునూరు పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీస్ జారీ

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని ఆకునూరు మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పులి బాలయ్యకు జిల్లా పంచాయితీ అధికారి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.గ్రామంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించారని,ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా చర్యలు తీసుకోలేదని షోకాజ్ నోటీసులో పేర్కొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

- గజ్వేల్ మాజీ ఏఎంసీ వైస్ చైర్మెన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన ఆకారం పెద్ద నర్సింలు, మస్కురి ఎల్లం దవాఖాన అధిక ఖర్చుల నిమిత్తం విషయమై గజ్వేల్ మాజీ ఏఎంసీ వైస్ చైర్మెన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి, దౌలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ వంటేరు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తిసుకొనిపోగా సీఎంఆర్ఎఫ్ దరఖాస్తూ చేసుకోగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయించారు. బాధితులకు ఆకారం నర్సింలు రూ.25వేలు మాస్కురి ఎల్లం రూ. 35వేలు మంజూరైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను రాచమల్ల ఉపేందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. లబ్దిదారులు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జూపల్లి భాస్కర్, గ్రామ అధ్యక్షులు జూపల్లి మధు, పోకల రాంచంద్రం తదితరులు ఉన్నారు.

కస్తూర్బా కాలనిలో కుంకుమ పూజ



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమ వారం హుస్నాబాద్ పట్టణంలోని కస్తూర్బా కాలనిలో మహిళలు కుంకు మ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విగ్నేశ్వర యొక్క విగ్రహ ప్రతిష్టాపన చేసి ఈ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పూజించి కుంకుమ పూజ చేశారు. గణేషుడి ఆశీర్వాదం ఎల్లపుడూ ఉండాలని అందరూ సుఖసంతోషాలతో బాగుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండ్ర రమాదేవి, బొజ్జ లావణ్య, కొంకటీ సుజాత, గడిపే లక్ష్మి పాల్గొన్నారు.

బొజ్జ గణపయ్య ఆశీస్సులు అందరికీ ఉండాలి

- వంగ రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-నంగునూరు

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నంగు నూరు మండలం లోని వెంకటాపూర్, కోనా యిపల్లి మండపాల్లో గణనాథులను దర్శించుకొని బీఆర్ఎస్ నాయకులు వంగ రాజేశ్వర్ రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల కార్యసిద్ధి మన విఘ్నేశ్వరుడు ఏ పూజ చేసిన ఏ శుభ కార్యం చేసిన మొదట పూజించేది మన విఘ్నేశ్వరేనని అన్నారు. ఆ గణనాథుని ఆశీస్సులు మన అందరి పై ఉండాలని, అలాగే కోనాయిపల్లి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఏ గ్రామానికి వెళ్లిన మీ కుటుంబ సభ్యుడిలాగా ఆహ్వానిచినందుకు ఆదరించిన ందుకు ధన్యవాదములు తెలిపారు. యువతతో నిమజ్జనం రోజు జాగ్రత్త వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ నిమ్మ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్ గౌడ్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

గతంలో అనుమతులు..ఇప్పుడు అభ్యంతరాలా...!



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో చెరువులు, కుంటలు, నాళాలు ఉన్నచోట గతంలో పనిచేసిన రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖ అధికారులు ఇండ్ల నిర్మాణానికి, రియల్ వ్యాపారుల దందాలకు అనుమతులు ఇచ్చి, రిజిస్ట్రేషన్ అయ్యే వరకు సహకరించిన వారు ఇప్పుడు ప్రభుత్వం మారడంతో చెరువుకుంటల్లో ఇల్లు నిర్మాణం, ప్లాట్లు చేశారు. అంటూ సంబంధిత శాఖ అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నారు. చెరువు కట్టల కింద రైతులకు సంబంధించిన పట్టా భూములను తీసుకున్న రియల్ వ్యాపారులు వాటిని ప్లాట్లు చేసి విక్రయించుకుని చేతులు దులుపేసుకున్నారు. గజ్వేల్, జగదేపూర్, తూప్రాన్, మనోహరాబాద్, వర్గల్, ములుగు, కొండపాక, కుక్కునూరుపల్లి, మర్కుక్ మండలాల్లో అక్కడక్కడ నిర్మాణాలు జరగాక గజ్వేల్, తూప్రాన్ మున్సిపాలిటీలో చాలా చోట్ల నిర్మాణాలు జరిగాయనే విమర్శలు దశాబ్ద కాలంగా వస్తున్నాయి. చాలా చోట్ల వర్షం నీరు వెళ్లే ప్రాంతంలోనే ప్లాట్లు చేసి ఇల్లు, ప్రభుత్వ భవనాలను సైతం నిర్మించారు. తూప్రాన్ చెరువు చుట్టూ నిర్మాణాలు జరిగాయి. అందులో ఎంత చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఎంతవరకు ఉందో మున్సిపల్ అధికారుల దగ్గర గాని రెవెన్యూ అధికారుల దగ్గర గాని సరైన రికార్డులు లేవు. గతంలో పనిచేసిన రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖల అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించటం వల్లే ఇప్పుడు చెరువు పరిధి, కుంటల పరిధి అని చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ అవసరాల కోసం కూడా చాలా చోట్ల ప్రభుత్వ భవనాలు నిర్మించారు. ప్రయివేట్ అసోషియేషన్లకు స్థలాలు ఇచ్చారు. ఇవన్నీటిని ఇప్పుడు కూల్చే పరిస్థితి వచ్చింది.గతంలో రెవెన్యూ అధికారులు భూ రికార్డులు పరిశీలించలేదు. రిజిస్టర్ అధికారులు ప్లాట్ రిజిస్టర్ చేసి యజమానికి అప్పగించారు. మున్సిపల్ అధికారులు ఇంటి నిర్మాణానికి అనుమతిచ్చారు. ఈ గొలుసు పద్ధతి ఒక గజ్వేల్ నియోజకవర్గంలో కాదు జిల్లాలో చాలా చోట్ల నిర్మాణాలు ఉన్నాయి. అనుమతులు ఇచ్చే ముందు ఆ స్థలాన్ని ఆ ఏరియా అధికారులు పరిశీలించకుండానే అనుమతులు ఇవ్వడంతో ఎప్పుడో ఒకసారి బహిర్గతం అవుతుంది. వినతి పత్రాలు ఇచ్చినంత మాత్రాన అధికార యంత్రాంగం సర్వే చేసి నోటీసులు జారీ చేస్తామని చెప్పడం సరైన కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. గజ్వేల్ పాండవుల చెరువు సమీపంలో చాలా ఇండ్ల నిర్మాణాలు జరిగా యి. చెరువు పక్కకే పట్టా భూమి ఒకప్పుడు ఉండేది. ఆ భూమిలోను నిర్మాణాలు జరిగాయని కానీ ఇప్పుడు చెరువు స్థలంలోనే నిర్మాణం జరిగినట్లు వాదనలు వినిపిస్తున్నారు. గజ్వేల్ మండలంలో మొత్తం 14 పెద్ద చెరువులు ఉన్నాయి. ఇందులో పాండవుల చెరువు 42,22 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉండగా శిఖం భూమితో బఫర్ జోన్‌తో కలిపి 104,22 ఎకరాల విస్తీర్ణం ముప్పై ఏళ్ల క్రితం ఉండేది. పాండవుల చెరువు నీరున్న ప్రాంతం సుమారు 25 ఎకరాల వరకు ఉంటుందని ఇరిగేషన్ అధికారులు అంచన వేస్తున్నారు. చుట్టూ మరో ఐదు ఎకరాల భూమి ఉన్నప్పటికీ వర్షం వచ్చినప్పుడు కోతకు గురై పక్కన పొలాల్లో కొంత కలిసిందని చర్చ జరుగుతుంది. దీనిపై ఇరిగేషన్ అధికారులు సర్వే రెండు రోజులుగా చేస్తున్నారు. హద్దులు పాతెందుకు సిద్ధమవుతున్నారు. దాని సమీపంలోనే రెండు మూడు వెంచర్లు కూడా పూర్తి చేసి విక్రయాలు జరిపారు. అయితే ఈ భూమి పాండవుల చెరువు కాదని సమీపంలో పట్ట భూముల నుంచి కొనుగోలు చేశామని రియల్ వ్యాపారాలు చెప్తున్నారు. ఏదేమైనా మూడు శాఖల అధికారులు స్థలం పరిశీలించిన తర్వాతనే అనుమతులు ఇవ్వాలని ఇప్పటికైనా ఆలోచన చేయాలని స్థానికులు కోరుతున్నారు.

గజ్వేల్‌లో మాయమైన కుంటలు, చెరువులు

సింగన్న కుంట సర్వే నంబర్ 176లో 5 ఎకరాల విస్తీర్ణం.
రుదున కుంట సర్వే నంబర్ 1002 లో 14.28 ఎకరాలు భూమి,
మెరుపు కుంట సర్వే నంబర్ 63లో 4.33 ఎకరాలు,
కొత్త కుంట సర్వే నంబర్ 110లో 5.39 ఎకరాలు,
సంఘనబోయిన కుంట సర్వే నంబర్ 726లో 17.35 ఎకరాలు,
పార్సికుంట సర్వే నంబర్ 230లో 17.ఎకరాలు,
అడవి మజీద్ కుంట సర్వే నంబర్ 685లో 7.16 ఎకరాలు,
ఎర్రగుంట సర్వే నంబర్ 559లో 35.17 ఎకరాలు,
పాత కుంట సర్వే నంబర్ 671లో 30.09 ఎకరాలు,
బడే మియాకుంట సర్వే నంబర్ 368లో 1.21 ఎకరాలు,
నన్నేమియ్యకుంట సర్వేనంబర్ 923లో నాలుగు ఎకరాల భూమి కనిపించ కుండా పోయాయి.

రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాము



గతంలోనే స్థానిక తహసీల్దార్ కు ఫిర్యాదు చేశామని మత్స్య కార్మికుల సంఘం నాయకులు గుంటుక శ్రీనివాస్ నవ తెలంగాణతో తెలిపారు. మత్స్య కార్మికులు జీవనోపాధి కోల్పోతున్నామని ఆయన ఆవేదన చెందారు. మత్స్య కార్మికుల నోట్లో మట్టి కొట్టినట్లు కనిపిస్తుంది అన్నారు. రాను రాను పాండవుల చెరువు కూడా నిర్వీరం అయ్యే అవకాశం కనిపిస్తుందని ఆయన ఆవేదన చెందారు.

-మత్స్య కార్మికులు గుంటుక శ్రీనివాస్

తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

- సాయుధ పోరాట అమరులకు నిజమైన వారసులు ఎర్రజెండానే
- సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరులకు నివాళులు
- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి





నవతెలంగాణ-మద్దూరు

నిజాం రజాకార్లను తరిమికొట్టి తెలంగాణ సాయుధ పోరాటంలో ఎర్రజెండా పార్టీలో ఎంతోమంది అమరులైతే బీజేపీ పార్టీ ఆ చరిత్రను వక్రీకరిస్తుందని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. ఈ నెల 10 నుంచి 17 వరకు నిర్వహించే అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా చేర్యాల నుంచి దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలోని బురుజు వద్దకు సోమవారం సీపీఐ(ఎం) పార్టీ నాయకులు, కార్యకర్తలు, హమాలీ కార్మికులతో కలిసి బైక్ ర్యాలీగా చేరుకొని, బురుజు వద్ద పూలమాలవేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీపీఐ(ఎం) మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1946 నుంచి 1951 వరకు జరిగిందని ఆ పోరాటం ఎర్రజెండా అండదండతోనే జరిగిందని తెలిపారు. నిజాం ప్రభుత్వంలో దున్నే వాడికే భూమి కావాలని భూ పోరాటం ఎర్రజెండా నాయకత్వంలో జరిగిందని తెలిపారు. ప్రపంచ చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం అంటే ఒక సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ పోరాటమని తెలిపారు. తెలంగాణలో ఎర్రజెండా నాయకత్వంలో పది లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిపెట్టారని తెలిపారు. బీజేపీ పార్టీ తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందువులు ముస్లింలు కొట్లాటగా చిత్రీకరిస్తున్నారన్నారు. ఈ చరిత్రను వక్రీకరించాలని ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలు నాయకులు కామ్రేడ్ మొయినుద్దీన్, సోయాబుల్లాఖాన్, షేక్ బందగి, లాంటి ఎంతోమంది ముస్లింలు తుపాకీ భుజాన వేసుకొని నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడిన గొప్ప వ్యక్తులు ఉన్నారని కొనియాడారు. ఇలాంటి చరిత్రను బీజేపీ వక్రీకరిస్తే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. గత కొద్ది రోజుల క్రితం రజాకర్ సినిమాతో తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే విధంగా బీజేపీ పార్టీ చేసిందని తెలిపారు. బైరాన్‌పల్లి గ్రామంలో నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన ఎంతోమంది ఎర్రజెండా బిడ్డలను పొట్టన పెట్టుకున్నారని తెలిపారు. పేద ప్రజల కోసం ప్రాణ త్యాగం చేసిన అమరులకు ప్రతి ఒక్క ఎర్ర జెండా బిడ్డ నివాళు లర్పించాలని కోరారు. ఎర్రజెండా బిడ్డలు అమరులైన ఈ స్థలాన్ని పుణ్యస్థలంగా భావించాలని కోరారు. బైరాన్‌పల్లిలో అమరులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం పెన్షన్ అందించాలని కోరారు. ఇంతటి చరిత్ర గల బైరాన్ పల్లి చరిత్రను పాఠ్యపుస్తకాల్లో వెంటనే చేర్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు నిజమైన వారసులు ఎర్రజెండా బిడ్డలేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, సందెబోయిన ఎల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, బద్దిపడగ కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, తాడూరి రవీందర్, దాసరి ప్రశాంత్, బత్తిని శారద, చొప్పరి శిరీష, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అమరులకు అగౌరవం..

నిజాం, రజాకార్లకు వ్యతిరేకంగా ఎదురొడ్డి తృణప్రాయంగా ప్రాణాలొదిలిన అమరులను కనీసం యాది చేసుకునే సమయం కూడా నేటి పాలకులకు, ప్రజాప్రతినిధులకు లేకపోయింది. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడానికి 'బైరాన్‌పల్లి తిరుగుబాటు' ఓ ప్రత్యేక భూమిక పోషించింది. మినీ జలియన్ వాలాబాగ్‌ను తలపించిన ఈ మారణహోమం 1948 ఆగస్టు 27న జరిగింది. ఇది జరిగిన 15 రోజుల్లోనే ఆపరేషన్ పోలో ద్వారా భారత ప్రభుత్వం నాటి నిజాంపై యుద్ధానికి దిగింది. దాంతో 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానాన్ని నిజాం రాజు భారతదేశంలో కలిపాడు. చరిత్రకెక్కిన ఈ మహాఘట్టానికి బైరాన్‌పల్లి బురుజు' ఓ నెత్తుటి సాక్ష్యం. కానీ అప్పటినుంచి నేటి వరకు ఏ ఒక్క పాలకులు కూడా ఈ గ్రామానికి సరైన గౌరవం ఇవ్వడం లేదు. ఒకేరోజు 115 మందికి పైగా ప్రాణాలు వదిలినా.. వారిని కనీసం గుర్తు చేసుకునే సమయం కూడా ప్రభుత్వానికి గానీ, ప్రజాప్రతినిధులకు గానీ లేకపోవడం సిగ్గుచేటు. ఒక్క సైనికుడు చనిపోయినా గౌరవ వందనం అందించే సాంప్రదాయం ఉన్న మన దేశంలో.. వందల మంది ఒకేరోజు చంపబడినా వారిని గుర్తు చేసుకునే సమయం లేకపోవడం బాధాకం "మంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు. గతేడాది వరకు ముఖ్యమైన వారు ఒవరో ఒకరు వచ్చి కనీసం నివాళ్లర్పించే వారు. కానీ ఈ యేడు ఆగస్టు 27న ఏ ఒక్క ముఖ్య నాయకుడు కూడా బైరాన్‌పల్లికి రాకపోవడం గమనార్హం.

చరిత్రకు బీటలు..



బైరాన్‌పల్లి మారణకాండకు గ్రామంలోని 'బురుజు' నెత్తుటి సాక్ష్యంగా ఉన్నది. పుస్తకాల్లో ఉన్న చరిత్రకు భౌతికరూపమే ఆ బురుజు. కానీ నేడు బురుజు బీటలు వారుతూ శిథిలావస్థకు వస్తున్నది. ఇప్పటికే 50 శాతం మేర బురుజు కూలిపోయింది. మిగిలిన నిర్మాణం కూడా దెబ్బతింటున్నది. పాలకులు, ప్రభుత్వం సరైన విధంగా పట్టించుకోకపోవడంతో ఆ చరిత్ర సాక్ష్యం కూడా కనుమరుగయ్యే స్థితికి వచ్చింది. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకుని.. బురుజుకు మరమ్మ తులు చేయించాలని.. ఓ స్మృతి వనాన్ని ఏర్పాటు చేసి నాటి చరిత్రను భవిష్యత్‌కు అందజేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా అమం "వీరుల త్యాగానికి గుర్తింపునివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

స్థానికుల డిమాండ్స్ :

నిజాం రజాకార్లను మూడు సార్లు ఓడించి.. భయంతో పరుగులు పెట్టించిన గొప్ప చరిత్ర మాది. ప్రతీ ఇంటి నుంచి ఓ వీర మరణం ఉన్నది. రజాకార్లకు ఓటమి భయం నేర్పిన మా గ్రామమంటే నిజాంలో వణుకు పుట్టింది. అందుకే మా గ్రామంపై ఘోరమైనా దాష్టికానికి ఒడిగట్టాడు. అలాంటి చరిత్ర కలిగిన మా గ్రామం నేడు అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉన్నది. కనీసం బస్టాండ్ కూడా లేదు. కాబట్టి చరిత్రలో నిలిచిన మా గ్రామాభివృద్ధికి ప్రభుత్వం చొరవ చూపాలి.

ముఖ్యంగా మాకు..

1. గ్రామాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి.
2. ఊరి చరిత్రను పాఠ్యపుస్తకాల్లో ఎక్కించాలి
3. స్మృతి వనం ఏర్పాటు చేసి.. పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి.
4. అమరవీరుల కుటుంబాలకు పెన్షన్ ఇవ్వాలి.
5. బురుజు, అమరవీరుల స్థూపాలకు మరమ్మతు చేయించాలి.
6. గ్రామం నుంచి జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలి.
7. గ్రామంలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేసి.. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులను ప్రోత్సహించాలి.

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను చెల్లించాలి

- ప్రభుత్వమే విద్యార్థులకు కోడిగుడ్లను పంపిణీ చేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి



నవతెలంగాణ-మిరుదొడ్డి

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి డిమాండ్ చేశారు. మిరుదొడ్డిలో మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకేసారి మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రభుత్వమే అంగన్వాడీ కేంద్రాలకు కోడిగుడ్లను సరఫరా చేస్తున్నట్టుగానే, మధ్యాహ్న భోజన కార్మికులకు కూడా ప్రభుత్వమే కోడిగుడ్లను సప్లై చేయాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయడంతో పాటు నెలనెలా చెల్లించాలన్నారు. ప్రతినెల మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు అందక అప్పులు చేసి విద్యార్థులకు భోజనం పెట్టాల్సిన స్థితి ఉంది. కార్మికులకు పెండింగ్ బిల్లులను చెల్లించకపోవడంతో కుటుంబ పోషన కూడా కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బిల్లులను అందించి, మధ్యాహ్న భోజన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మిరుదొడ్డి మండల కార్యదర్శి అంజయ్య, మధ్యాహ్న భోజన కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరపాలి

- తొగుట సీఐ షేక్ లతీఫ్



నవతెలంగాణ- రాయపోల్

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగింపు దశకు వచ్చాయని శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించుకోవాలని తొగుట సీఐ షేక్ లతీఫ్ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలంలోని దొమ్మాట, సూరంపల్లి, దీపాయంపల్లి సందర్శించారు. దౌల్తాబాద్ మండల కేంద్రం గణేష్ రామయంపేట్ రోడ్డు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా స్వామివారిని కొలుచుకోవడం జరుగుతుందన్నారు. తొగుట సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాలలో పర్యటించాను కానీ దౌల్తాబాద్ లోని గణేష్ రామాయంపేట రోడ్డు కమిటీ సభ్యులు రకరకాల పూలతో స్వామి వారికి పూజ చేయడం మా చిన్ననాటి రోజులు గుర్తుకొస్తున్నాయన్నారు. డీజేలకు అనుమతి లేదని భక్తిశ్రద్ధలతో కోలాటం ఆటపాటలతో శోభాయాత్ర కొనసాగించాలన్నారు. సాయంత్రం వేళ తొందరగా శోభయాత్ర ప్రారంభించాలన్నారు. భారతదేశాన్ని ఆంగ్లేయులు పరిపాలన కొనసాగిస్తున్న సమయంలో బాలగంగాధర్ తిలక్ ఈ గణనాథుని మండపాలను ఏర్పాటు చేసి దేశ ప్రజలందరిని ఏకం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ రామయంపేట రోడ్డు కమిటీ అధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాస్ గుప్త, కమిటీ నిర్వాహకులు బానప్పగారి అంజిరెడ్డి, నాగ భైరవరెడ్డి, రెడ్డి రవి కుమార్, వివేకానంద విద్యాలయం ప్రధానోపాధ్యాయులు కర్ణ పురుషోత్తం, బ్యాటరీ శివ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఏలురి రాంరెడ్డి ఆశయాల బాటలో సాగుదాం

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

నిత్యం శ్రమజీవుల కోరకు నమ్మిన సిద్ధాంతం కోసం అనేక ప్రజా పోరాటాల చేసి పేదల సంక్షేమం కోసం పనిచేసిన త్యాగధనుడు ఏలురి రాంరెడ్డి ఆశయాల సాధనలో ముందుకు వెళ్దామని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏలూరి రామ్ రెడ్డి 6వ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రా పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గడిపె మల్లేష్ మాట్లాడుతూ ఏలురి రాంరెడ్డి పేదల రాజ్యం స్థాపనే లక్ష్యంగా పనిచేసిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన నాయకుడని అన్నారు. రైతు కూలీలు శ్రమజీవుల రాజ్యం కోరకు రాంరెడ్డి ఆశయాల సాధన కోసం ప్రజా పోరాటాలకు సన్నద్ధం కావాలని గడిపె మల్లేశ్ కోరారు. పాలకుల పనితీరుపై ఉద్యమించాలని యువత ముందుండి పోరాడాలని గడిపె మల్లేశ్ కోరారు. సీపీఐ ఎర్రజెండా పోరాటాల బాటలో ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ పేదలకు న్యాయం జరిగేంతవరకు ఎక్కడిక్కడ పాలకుల విధానాలను ఎండ గట్టేందుకు కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, పిట్టల బాలయ్య సీపీఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, కాల్వల ఎల్లయ్య మహిళా సమాఖ్య నాయకురాల్లు, తదితరులు పాల్గొన్నారు.

ఇప్పటివరకు మల్లన్నసాగర్‌లో అత్యధిక గోదావరి జలాలు



నవతెలంగాణ-తొగుట

ప్రస్తుతం మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లో 18.90 టీఎంసీల నీరు నిల్వ ఉందని మల్లన్నసాగర్ డిఈఈ చెన్ను శ్రీనివాస్ అన్నారు. సోమవారం ప్రెస్ నోట్ ద్వారా తెలిపిన వివరాల ప్రకారం 2024-25 సీజన్ లోనే నేటి వరకు 16.20 టీఎంసీల (శతకోటి ఘనపుటడుగులు) గోదావరి నీటిని మల్లన్నసాగర్ రిజర్వాయర్ లోకి పంపింగ్ చేశామన్నారు. ఈ నీటిలో 5.80 టీఎంసీలు కొండపోచమ్మ సాగర్‌కు తరలించగా మల్లన్నసాగర్ రిజర్వాయర్ లో ఇంత కుముందే ఉన్న 8.50 టీఎంసీల నీటికి అదనంగా ఈ సీజన్ లో ఇప్పటివరకు 10.400 టీఎంసీల నీటిని నింపామని పేర్కొన్నారు. తద్వార ప్రస్తుతం మల్లన్నసాగర్ రిజర్వాయర్ లో 18.90 టీఎంసీల నీటిని నిల్వ ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఇది ఇప్పటివరకు మల్లన్నసాగర్ లో నింపిన అత్యధిక నీరు, అంతేకాకుండా రైతన్నలకు వానాకాలం, యాసంగి పంటలకు అవసరమైన సాగునీటిని అవసరాల నిమిత్తం సరి పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతు ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం మల్లన్నసాగర్ రిజర్వాయర్ లో 21 టీఎంసీలను నిలువచేసే ఉద్దేశ్యంతో ఈ ఎత్తిపోతల ప్రక్రియను 20వ తేదీ వరకు కొనసాగిం చడానికి ప్రభుత్వం ప్రతిపాదించారని అన్నారు. ఈ నీరు ప్రస్తుతం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా వస్తున్న వరదను మధ్యమానేరులో వడిసిపట్టి అన్న పూర్ణ, రంగనాయకసాగర, మల్లన్నసాగర్ ద్వారా కేవలం మూడు అంచెల ఎత్తిపోతల ద్వారా అతి తక్కువ విద్యుత్ వినియోగించి రైతు ప్రయోజనాల నిమిత్తం రిజర్వాయర్లలో నీటిని నింపామని అన్నారు.